సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 మార్చి 2017
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల





# సెమీస్‌లో సూపర్ షో


DELHI PUBLIC SCHOOL
NADERGUL CAMPUS
ART INFUSED
SCHOOL
EXCELLENCY IN
4
3 ACADEMICS
2 SPORTS
1 ARTS
As an answer to the long awaited doorway of excellency in academics coupled with training in sports, Delhi Public school opened its third branch at Nadergul, for the residents around and in Nadergul along with the Seven Research Labs at DRDO, the TCS and the GMR groups. DPS – Nadergul comes with the strong vision and stands as a premier educational institute in the twin cities of Hyderabad and Secunderabad. The school follows the vision of its "Almamater" at Nacharam and promises to fulfil the academic, sporting and holistic needs of its students. As the vision of a true Global World School, Delhi Public School – Nadergul has already been associated with ITC, Green Sole and is currently on another project with UNICEF.
Survey No 469/1, Nadergul Village,Behind Noble Women's College,
Saroornagar Mandal, RR District,Hyderabad, Telangana – 501510
(+91) 7337329964
www.dpsnadergul.in

# MAHAVEER
## GROUP OF INSTITUTIONS
(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)






Counseling Code : MHVR

### MAHAVEER
### INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

Estd : 2001

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

**Email: mist.admissions@gmail.com | website : mist.ac.in**

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG | |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA | |

Counseling Code : MHVR

### MAHAVEER
### Institute of Science & Technology Polytechnic (2nd Shift)

Estd : 2009

(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)

**Email: mist.admissions@gmail.com | website : mist.ac.in**

Courses Offered :

| | |
|---|---|
| Polytechnic | DECE \| DEEE \| DCME \| DME \| DCE |

Counseling Code : AARM

### AAR MAHAVEER
### ENGINEERING COLLEGE

Estd : 2010

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

**Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in**

Courses Offered :

| | |
|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| MECH. |

### MAHAVEER DEGREE COLLEGE
### For Arts, Commerce & Science

Estd : 2014

(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)

**Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com**

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Com | Computers & General | B.Sc | MSCs |

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

## FOR NRI / MANAGEMENT SEATS

Ph. : 040-6459 3899, 6459 6979, 65810046

Cell: 7093600300 | 7093600400 | 9849516669 | 9849944411
7032211640 | 7032211641 | 7032211643 | 9542001907

Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.



విద్యను దాచుకోవడం కన్నా పంచితే మరింత పెరుగుతుంది– మహాత్మా గాంధీ

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:27 | సంచిక:09 | 25 మార్చి 2017


ఈ సంచికలో...


- అంత్యోదయతో అద్భుత విజయం! ... 5
- మహిళా సర్పంచ్‌లతో సానుకూల మార్పు ... 6
- వడగండ్ల బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి!...7
- నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం! ... 8
- సెమీస్‌లో సూపర్ షో ... 9
- మోదీ వెంటే ప్రజలు ...10
- 'నూతన భారత్' కనిపిస్తుంది ...12
- పెద్ద పార్టీనా..? మెజారిటీ కూటమా? ...14
- సర్వజనామోద నాయకుడు మోదీ ...15
- నోట్లరద్దుపై మూతపడ్డ విమర్శకుల నోళ్లు ...16
- విశ్వసనీయతే యూపీ విజయ రహస్యం ...18
- యూపీ ప్రజలు కుల, మత రాజకీయాలను తిప్పికొట్టారు ...20
- తేజస్సు గల వ్యక్తిత్వం ...21
- 'శత్రు' ఆస్తులపై వారసులకు హక్కులేదు ...22
- జాతీయ లక్ష్య సాధనా మార్గం! ...23
- భారీ బడ్జెట్ కాదు... బడాయి బడ్జెట్ ...24
- అప్పుల తెలంగాణగా మారుస్తున్న కేసీఆర్ ...26
- నిరసనలపై కేసీఆర్‌లో అసహనం ...27
- గనుల కోసం జనం గొంతు కోస్తారా..!? ...28
- స్లమ్స్.. నరకానికి నకళ్లు ... 29
- తప్పుదోవ పడుతున్న ముస్లిం యువత ...30
- జైట్లీ బడ్జెట్ ప్రశంసనీయం ...32
- అందరికీ ఆరోగ్య సేవలు ...34



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


## సంపాదకీయం

# అంత్యోదయతో అద్భుత విజయం!

ఉత్తర ప్రదేశ్, గోవా తదితర ఐదు రాష్ట్రాల్లో శాసన సభలకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్, కమ్యూనిష్టు గుంపుల కల కకావికలమైంది. అవినీతి, నల్లధనం నిర్మూలనలో భాగంగా మోదీ ప్రభుత్వం చేపట్టిన పెద్ద నోట్ల రద్దును కూడా ఎన్నికలకే ముడి పెట్టి ఈ కలల బేహారులు దుర్వ్యాఖ్యానాలు వినిపించారు.

దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌తో సహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లోను దేశ ప్రజలు భారీ ఎత్తున బిజెపికి ఓటు వేశారు. ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరగ్గా నాలుగింటిని తన ఖాతాలో వేసుకున్న బిజెపికి పంజాబు దక్కలేదనే లోటును ఉత్తర ప్రదేశ్ ఘన విజయం తీర్చగలదు!

ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలను నిర్ణయించగల స్థాయిలో ముస్లిము జన సంఖ్య గణనీయంగా ఉన్నా అక్కడ ముస్లిములకు బిజెపి ఒక్క స్థానాన్ని కూడా కేటాయించ లేదు. బిజెపి ముస్లిము వ్యతిరేక పార్టీ అని ప్రత్యర్థులు, మత పెద్దలు అంతా కలిసి కోడై కూశారు. అయినా సరే, 403 స్థానాలున్న యుపిలో ప్రజలు బిజెపిని 312 స్థానాల్లో గెలిపించారు. ముస్లిము ఆధిక్యత గల నియోజకవర్గాల్లో సైతం బిజెపి గెలవడం ప్రత్యర్థులకు మింగుడు పడడం లేదు.

అద్భుతమైన ఎన్నికల ఫలితాల వెనుక గల పరమాద్భుత కారణాన్ని కొందరు సోషల్ మీడియాలో ప్రచారంలో పెట్టారు. వాస్తవాలను వెల్లడిస్తున్న వారి లెక్కల ప్రకారం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఉత్తర ప్రదేశ్‌లో విద్యుత్ సౌకర్యం లేని 1529 గ్రామాలకు గాను కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చాక 1464 గ్రామాలను విద్యుదీకరించారు. 2010-12 మధ్యన బియస్పీ పాలనలో 23 గ్రామాలను, యస్పీ పాలనలో మూడే గ్రామాలను విద్యుదీకరించారు.

ఉజ్జ్వల పథకం కింద ఉత్తర ప్రదేశ్‌లోని పేదలకు ధరావత్తు లేకుండా సబ్సిడీ ధరకు వంట గ్యాస్ సౌకర్యం కల్పించడంతో సుమారు 50 లక్షల 26 వేల పేద గృహాలకు పొగ బాధ నుండి విముక్తి లభించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ పథకం వల్ల లబ్ధి పొందిన ఇళ్ళు 12,500 ఉండొచ్చని అంచనా.

స్వావలంబన ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించడానికి యుపిలో ముద్రా పథకం కింద 2015-16 మధ్య కాలంలో పేదలకు 33లక్షల 45వేల 382 రుణాలు మంజూరు కాగా, 12వేల 275 కోట్ల విలువైన ఆర్థిక సాయం లభించింది. 28 లక్షల 60 వేల 243 మందికి హామీ అవసరం లేకుండా 10 వేల 755 కోట్లు విలువ గల రుణాలు మంజూరయ్యాయి.

అయితే ఈ డబ్బంతా రాజకీయ నాయకులు, వారి తాబేదారులతో సంబంధం లేకుండా నేరుగా బ్యాంకుల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరింది. ఒక్క యుపిలోనే సుమారు 40 మిలియన్ల (నాలుగు కోట్ల) జన్‌ధన్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. సురక్షా బీమా యోజన కింద కేవలం 12 రూపాయల స్వల్ప ప్రీమియంతో దాదాపు 10 లక్షల మంది బీమా సౌకర్యం పొందారు. ఎన్నడూ బ్యాంకు మెట్లయినా ఎక్కని పేద ప్రజల కోసం బ్యాంకుల తలుపులు తెరుచుకోవడం మోదీ పాలనలో సాధ్యమైంది.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మాణ పథకం వల్ల ప్రతి నియోజకవర్గంలో పారిశుధ్యం మెరుగుపడి, ఫలితాలు కళ్ళకు కనిపించ సాగాయి. ఈ పథకాలేవీ ప్రత్యేక కులానికో, మతానికో, వర్గానికో ఉద్దేశించినవి కావు. ముద్రా పథకం కింద రుణాలు, ఉజ్జ్వల పథకం కింద వంట గ్యాసు, జన్‌ధన్ ఖాతాలతో బీమా సౌకర్యం ఇలాంటివి అన్నీ పేదరికం వంటి అర్హతలను బట్టి ఇతరులతో పాటు తమకూ మతంతో సంబంధం లేకుండా లభించడాన్ని ముస్లిములు గమనించారు. కులం, మతంతో సంబంధం లేకుండా పంక్తి చివరి వాని నుండి ఆరంభించి పేదల సంక్షేమ పథకాలను అమలు చేయాలనే అంత్యోదయను బిజెపి ఆచరించి చూపుతోందని ముస్లిములతో సహా అన్ని మతాల, కులాల ప్రజలు అర్థంచేసుకున్నారు.

ఈ ఎన్నికల్లో ప్రతిఫలించిన ఓటర్ల మనోగతాన్ని విశ్లేషిస్తూ, అభివృద్ధికి కులం లేదని, పేదరికానికి మతం లేదని, దేశ సౌభాగ్యానికి, పేదరిక నిర్మూలనకు, సుపరిపాలనకు అవినీతిని సహించని ప్రధానికి మద్దతుగా ప్రజలు ఓటేశారని, అంత్యోదయతో బిజెపి అద్భుత ఫలితాలను సాధించింది అని చెప్పడం అక్షర సత్యం!




# మహిళా సర్పంచ్‌లతో సానుకూల మార్పు

పరిశుభ్రమైన భారత దేశాన్ని ఆవిష్కరించే దిశగా సాగుతున్న ఉద్యమానికి విస్తృత స్థాయిలో సహకారాన్ని అందించిన సర్పంచ్‌లను సత్కరించే కార్యక్రమం “స్వచ్ఛ శక్తి 2017” స్ఫూర్తిదాయకంగా సాగింది. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో మార్చి 8న జరిగిన ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొని మహిళా సర్పంచ్‌లపై ప్రశంసల వర్షం కురిపించారు. రాజకీయ స్వేచ్ఛ కన్నా పరిశుభ్రత మరింత ముఖ్యమైనదని చాటి చెప్పిన గాంధీ మహాత్ముని 150వ జయంతిని 2019వ సంవత్సరంలో జరుపుకోనున్నామని ఈ సందర్భంగా ప్రధాన మంత్రి గుర్తు చేశారు.

పరిశుభ్రత దిశగా ఆరంభించిన ఈ ప్రస్థానాన్ని కొనసాగించవలసిందిగా సమావేశానికి తరలివచ్చిన మహిళా సర్పంచ్‌లను ప్రధాని కోరారు. స్వచ్ఛతను మనం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. దుమ్ము, ధూళిని పారదోలి పరిశుభ్రతకు పెద్ద పీట వేసిన రోజు పేదలు అత్యధిక ప్రయోజనం పొందుతారని అన్నారు.

సత్కారం పొందుతున్న మహిళలు అనేక అపోహలను పటాపంచలు చేశారని, వారు గ్రామీణ భారతదేశంలో ఒక సానుకూల మార్పు అనేది ఏ విధంగా ఆరంభమైందో ఆచరణాత్మకంగా నిరూపించారని ప్రధాన మంత్రి అన్నారు. మహిళా సర్పంచ్‌లు గుణాత్మకమైన మార్పును తీసుకురావాలని కోరుకుంటున్నారని, వారిలో ఒక సకారాత్మకమైన మార్పును తీసుకురావడానికి అవసరమైన దృఢ సంకల్పాన్ని వారితో భేటీ అయినప్పుడు తాను గమనించానని నరేంద్ర మోదీ చెప్పారు.

‘భేటి బచావో – భేటీ పడావో’ గురించి ప్రస్తావిస్తూ, ఆడ పిల్లలను పిండ దశలోనే అంతమొందించడానికి స్వస్తి పలికే ఉద్యమంలో మహిళా సర్పంచులు ఉన్న గ్రామాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వివక్షా పూరితమైన ఆలోచనా సరళిని ఆమోదించజాలమని, బాలురు, బాలికలు విద్యార్జనకు సమాన అవకాశాలను పొంది తీరాలని ప్రధాన మంత్రి అన్నారు.

మన పల్లెలలో గొప్ప మార్పును తీసుకురాగల శక్తి సాంకేతిక పరిజ్ఞానానికి ఉందని చెప్పారు. పురస్కార విజేతలను ప్రధాన మంత్రి అభినందిస్తూ, వారు యావత్ భారతదేశానికే ప్రేరణ అందిస్తున్నారని కొనియాడారు.

–జనసందేశ్ ప్రతినిధి

## ‘మాతృత్వ ప్రయోజన(సవరణ) బిల్లు, 2016’కు ఆమోదం

**మాతృత్వ ప్రయోజన (సవరణ) బిల్లు, 2016 మార్చి9న లోక్‌సభలో ఆమోదం పొందింది. దీంతో ఉద్యోగిణిలకు అనేక ప్రయోజనాలు కలగనున్నాయి.**

**బిల్లు ప్రయోజనాలు:**

- మహిళా ఉద్యోగులు 26 వారాలపాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను తీసుకోవచ్చు. ఇప్పటివరకు 12 వారాలు మాత్రమే ఇస్తున్నారు.
- తొలి ఇద్దరు చిన్నారులకు జన్మనిచ్చినప్పుడు 26 వారాల సెలవును అనుమతిస్తారు. మూడో శిశువుకు జన్మనిచ్చినప్పుడు 12 వారాల సెలవు మంజూరు చేస్తారు.
- మూడు నెలల కంటే తక్కువ వయసున్న శిశువులను చట్టబద్ధంగా దత్తత తీసుకునే మహిళలకు, తమ అండం ద్వారా సరోగసీ విధానంలో బిడ్డకు జన్మనిచ్చే తల్లులకు 12 వారాలపాటు వేతనంతో కూడిన మాతృత్వ ప్రయోజన సెలవులు ఇస్తారు.
- 50 లేదా అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులుండే ప్రతి సంస్థ.. నిర్దేశిత దూరంలో చిన్నారుల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటుచేయాలి. వాటిని సందర్శించేందుకు మహిళా ఉద్యోగులను రోజుకు నాలుగుసార్లు అనుమతించాలి.
- వీలైతే ఇంటి నుంచి పని చేసే వెసులుబాటును మహిళలకు యాజమాన్యం కల్పించవచ్చు.
- 18 లక్షలమంది మహిళలు లబ్ధి పొందే అవకాశం
- పది లేదా అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులున్న అన్ని సంస్థలకు వర్తింపు



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. – దీన్‌దయాళ్జీ

విశ్లేషణ

# వడగండ్ల బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి!

వడగండ్ల వాన బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. లక్ష్మణ్ నేతృత్వంలో బిజెపి బృందం మార్చి 8న మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని వివిధ గ్రామాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో, గ్రామాలలో ఇళ్లు దెబ్బతిన్న మహిళలతో, గ్రామస్తులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ వర్షాలు, వడగండ్ల వానతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు రైతులకు తీరని నష్టం కలగిస్తున్నాయని వాపోయారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఒక్క రైతు కూడా నష్టపోకూడదనే ఆశయంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఫసల్ బీమా యోజన'ను ప్రవేశపెట్టారని, అయితే వ్యవసాయాధికారులు నిర్బంధంగా రైతులతో ఫసల్ బీమా ప్రీమియాన్ని కట్టించి, బీమా చేయించాలని కోరారు. కీసర ప్రాంతంలో అధికారులు రైతులతో బీమా చేయించకపోవడంతో వారు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నష్టాన్ని అంచనావేసి రైతులకు ఇతోధికంగా సహాయాన్ని అందించాలని కోరారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల కరీంనగర్, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలతోపాటు ఇతర ప్రాంతాలలో రైతులకు ఉపశమనం కలిగించే అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





కీసర తదితర ప్రాంతాల్లో రైతులు బ్యాంకులు, ఇతరత్రా ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నుండి పంట రుణాలు తీసుకున్నారు. తాజా వడగండ్ల వానతో రైతులు పెట్టుబడితో పాటు అన్ని రకాలుగా దెబ్బతిన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రకృతి వైపరీత్యాల తోడవడంతో రాష్ట్రంలో వ్యవసాయం చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొన్నదని లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. లక్ష రూపాయల లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా మాఫీ చేస్తామని చెప్పిందని దుయ్యబట్టారు. తగిన సమయంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. సాధారణంగా ఫసల్ బీమా యోజనలో చేరిన రైతులు రుణాలు పొందే సమయంలోనే పంటల బీమాను బ్యాంకులు చేస్తాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చెయ్యక పోవడంతో రైతులకు కొత్త రుణాలు ఇవ్వని కారణంగా ఫసల్ బీమా యోజనలో చేరలేక పోయారు. దీంతో రైతులు ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోతే పరిహారం పొందలేక పోతున్నారు. ఇది వ్యవసాయరంగంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఈ నేపథ్యంలో "రైతులను బీమా పథకంలో చేర్పించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలి. వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలి," అని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

రెండు సంవత్సరాల కరవు అనంతరం ఈ సంవత్సరం ఆలస్యంగానైనా వర్షాలు పడటంతో రైతులు అక్కడక్కడా పంటలు వేసుకుంటే, అవి కాస్తా ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతినడంపై విచారం వ్యక్తం చేశారు. దేశంలో అత్యధిక రైతు ఆత్మహత్యలు తెలంగాణలో జరుగుతున్నా వారిని ఆదుకోవడంలో, ఆత్మహత్యలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి రైతులను మరింత సంక్షోభంలోకి నెడుతోందని ఆందోళన చెందారు.

రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం చెల్లించాలని, ప్రకృతి వైపరీత్యాల్లో ఇళ్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అటు తెలంగాణలో ఖాళీగా ఉన్న వ్యవసాయ అధికారుల పోస్టులను కూడా భర్తీ చేయాలని స్పష్టం చేశారు. లేకుంటే రైతుల పక్షాన బిజెపి ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని డా॥ లక్ష్మణ్ హెచ్చరించారు.

ఈ బృందంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూధన్ రెడ్డి, బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ ఎస్.మల్లా రెడ్డి, పి.మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ జి.మనోహర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎం. రఘునందర్ రావు, ఎన్.వి.సుభాష్, కొల్లి మాధవి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నానావత్ బిక్కునాథ్ నాయక్, యువమోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.విక్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి




# నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం!

మిడ్‌మానేరు భూ నిర్వాసితులది ధర్మ యుద్ధమని, చివరకు ధర్మమే గెలుస్తుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు కుండబద్దలు కొట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాకలో మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలపై మార్చి 17న బిజెపి తెలంగాణ 'రైతు పంచాయితీ' నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మురళీధర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మహిళలు తమ సమస్యలను ప్రస్తావిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. నిర్వాసితుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తులను గవర్నర్‌కు అందచేస్తామని వారికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం ఉంటే అక్కడ 'రైతు పంచాయితీలు' నిర్వహిస్తామని వెల్లడించారు. జలాశయాల్లో సర్వం కోల్పోతున్న భూ నిర్వాసితులను విస్మరించడం తగదని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న



నిర్వాసితులు తమకు దక్కాల్సిన న్యాయమైన పరిహారం చెల్లించమనే హక్కు నిర్వాసితులకు లేదా అని ప్రశ్నించారు. సీఎం అత్తగారి ఊరైన కుదురుపాకకు మేలు చెయ్యని కేసీఆర్... రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ ఎలా చేస్తారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి అంటే ఎర్రవల్లిలో రెండు పడక గదుల ఇళ్లు నిర్మించడం కాదని మిడ్‌మానేరు ముంపు నిర్వాసిత కాలనీల్లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కలెక్టర్లను నమ్ముకున్నోళ్ల కంటే ప్రజలను నమ్ముకున్నోళ్లే బాగుపడ్డారని అన్నారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నిర్వాసితుల కోసం అనేక డిమాండ్‌లు చేసిన వారు అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరిన ప్రజాప్రతినిధులను అరెస్టులు, బైండోవర్‌లు చేయడం వల్ల ఉద్యమాలు ఆపలేరని స్పష్టం చేశారు.

2019 ఎన్నికల్లో అబద్దాలు ఆడితే నడవదని, ఇన్ని రోజులు ఆడిన అబద్ధాలను ఒక్కొక్క క్లిప్పును తీసి మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని కేసీఆర్‌ను హెచ్చరించారు. కేసీఆర్ కాంగ్రెస్‌తో నాటకాలు ఆడితే నడుస్తుందేమో కానీ... నరేంద్రమోదీతో నాటకాలు ఆడితే నడవదని తేల్చి చెప్పారు. బిజెపికి బలం లేదు, కార్యకర్తలు లేరు, నాయకులు లేరు అని మాట్లాడుతన్న కేసీఆర్ పుట్టుకతోనే లీడర్ అయ్యాడా.. అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు అహంకారం పనికిరాదని హితువు పలికారు. ఓట్ల కోసం తాను రాలేదని రైతుల శ్రేయస్సు కోసం బిజెపి పనిచేస్తుందన్నారు. 2019 ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత సంవత్సరం బడ్జెట్‌లో 70శాతం నిధులు మాత్రమే ఖర్చుచేశారని, ప్రస్తుత బడ్జెట్ అంకెల గారడీని తలపిస్తుందన్నారు. రైతుల అభివృద్ధే బంగారు తెలంగాణకు గీటురాయని, రైతుల పక్షాన పోరాడేందుకు బిజెపి ముందుంటుందని మురళీధర్ రావు స్పష్టం చేశారు.

కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మదుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలను టీఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. రైతులకు రుణమాఫీ అందని ద్రాక్షగా మరిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మిడ్‌మానేరు ముంపు నిర్వాసితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, రాష్ట్ర నాయకుడు ఆది శ్రీనివాస్, లింగంపల్లి శంకర్, మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, కాతం తిరుపతిరెడ్డి, ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు కూస రవీందర్, మాన్వాడ సర్పంచి రామిడి శ్రీనివాస్, కొదుముంజ సర్పంచి పెద్ది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



కులం ఏదైనా మంచి పనులు చేసిన వారే ప్రసిద్ధులు, కీర్తిమంతులవుతారు. – ఠాగూర్




ముఖచిత్ర కథనం

# సెమీస్‌లో సూపర్ షో

• భువన

ప్రభంజనం.. అద్భుత విజయం... అఖండ విజయం... మోదీ సునామీ... గ్రాండ్ విక్టరీ... దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించే ఉత్తర ప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై బిజెపి గెలుపును వర్ణిస్తూ వినియోగించిన పదాల్లో ఇవి కొన్ని మాత్రమే..! ఆ మాటకొస్తే యూపీలోనే కాదు.. దేవభూమి ఉత్తరాఖండ్‌లోనూ కమలం గాలికి హస్తం అస్తవ్యస్తమైంది. మిత్రపక్షాల సహకారంతో మణిపూర్‌లో తొలిసారి బిజెపి పతాకం రెపరెపలాడగా.. గోవాలో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంది. పంజాబ్ ఒకింత నిరాశపర్చినా ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపిదే సంపూర్ణ ఆధిపత్యం. ప్రజలు బిజెపికే బ్రహ్మరథం పడుతున్నారు... కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉన్నారు.

నోట్ల రద్దు అనంతరం కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున దుష్ప్రచారానికి తెగబడిన తరుణంలో వెలువడిన ఈ ఫలితాలు... మోదీ పాలనకు గీటురాయి అయితే.. అమిత్ షా వ్యూహచతురతకు ప్రతిఫలం..! అమిత్ షా మాటల్లో చెప్పాలంటే కోట్లాది కార్యకర్తల శ్రమకు దక్కిన ఫలితం.! సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేస్తోన్న రెండున్నరేళ్ల మోదీ పాలన ప్రజల్లో బిజెపి విశ్వసనీయతను పెంచితే... కిందిస్థాయి వరకు సంస్థాగతంగా పార్టీని పటిష్టపరుస్తూ అమిత్ షా రచించిన వ్యూహాలు ఆ విశ్వసనీయతను ఓట్లుగా మలచాయి. ఫలితంగా మోదీ-షా జోడి సృష్టించిన ఎన్నికల సునామీలో కాంగ్రెస్ సహా ప్రత్యర్థి పార్టీలు కొట్టుకుపోయాయి. ప్రాంతీయ పార్టీకి ఎక్కువ.. జాతీయ పార్టీకి తక్కువ అన్న చందంగా మారింది.. 125 ఏళ్ల చరిత్ర అని చెప్పుకొనే కాంగ్రెస్ పరిస్థితి. ఈ పార్టీలు ప్రజల్లోనే కాదు... రాజకీయ వర్గాల్లోనూ తిరస్కారానికి గురవుతున్నాయని స్పష్టమవుతుంది. గోవా, మణిపూర్‌లోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ కన్నా రెండో స్థానంలో ఉన్న బిజెపికి మద్దతుగా నిలవడమే నిదర్శనం. 2019 ఎన్నికలకు సెమీఫైనల్‌గా వర్ణించిన ఈ ఎన్నికల్లో బిజెపి సూపర్ షోతో ప్రజల మన్ననలు చూరొగొంది.. పూర్తి ఆత్మవిశ్వాసంతో ఫైనల్ సవాల్‌కు సిద్ధమైంది.. అయితే... బిజెపితో పోటీ పడేగలిగే పార్టీలు కనుచూపుమేరలో కూడా కనిపించకపోవడం కొసమెరుపు.





# మోదీ వెంటే ప్రజలు





**యం. వెంకయ్యనాయుడు**
కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి



ప్రతీదాన్నీ వ్యతిరేకించడమే పనిగా పెట్టుకొన్న కాంగ్రెస్, దాని మిత్రపక్షాల కుత్సిత రాజకీయాల్ని ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రజలు పూర్తిగా తిరస్కరించారు. నల్లధనం, అవినీతి అనే జంట దుష్కృత్యాలను తుద ముట్టించేందుకు ఉద్దేశించిన చరిత్రాత్మక పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో ఆమోదించారు. 'అందరితో, అందరి అభివృద్ధి' అన్న ఎన్‌డీఏ అజెండాతో ప్రజలు సంపూర్ణంగా మమేకమయ్యారని ఈ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తీర్పు చాటి చెప్పింది. మోదీ అభివృద్ధి మంత్రానికి తిరుగులేదని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమ్మోహక శక్తి, అమిత్ షా రాజకీయ వ్యూహచతురత ముందు బిజెపి రాజకీయ వ్యతిరేక శక్తులు చిత్తయ్యాయి. నిజమైన జాతీయ పార్టీగా బిజెపి రథం ఇప్పుడిక అప్రతిహతంగా దూసుకెళుతోంది. ఈ అయిదు రాష్ట్రాల ఎన్నికలు 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికలకు 'సెమీఫైనల్' వంటివని కొంతమంది రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానించారు. రాబోయే ఫైనల్‌లో కూడా ఎన్‌డీఏ సునాయాసంగా గెలుపొందగలదని బిజెపి గట్టిగా నమ్ముతోంది.


ప్రజలు మరోసారి గొప్ప విజ్ఞత చాటుకొన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఎస్‌పీ-కాంగ్రెస్ అవకాశవాద కూటమిని చిత్తుచిత్తుగా ఓడించారు. ఉత్తరాఖండ్‌లో సైతం భారీఎత్తున బిజెపికి ఓటు వేశారు. బిజెపి రాజకీయ ప్రత్యర్థులు మాత్రం అలాంటి పరిపక్వత ప్రదర్శించలేకపోయారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించే బదులు, కొన్ని రాజకీయ పార్టీల నాయకులు దాన్ని అపహాస్యం చేస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల సందర్భంగా బిజెపి మతపరమైన పునరేకీకరణకు పాల్పడిందంటూ నిందారోపణలు చేస్తున్నారు. అంటే, బిజెపికి ఓటు వేసినవారంతా ఇదివరకు లౌకికవాదులని, ఇప్పుడు హఠాత్తుగా మతవాదులుగా మారిపోయారనా దీని అర్థం? బిజెపి చారిత్రక విజయంతో కుతకుతలాడి పోతున్న ఒక విపక్ష నాయకురాలైతే ఈవీఎమ్‌లను బిజెపి తనకు అనుకూలంగా మార్చుకొందని అనేదాకా వెళ్లారు. ఇంతకన్నా అర్థం పర్థం లేని మాట ఇంకేమైనా ఉంటుందా?


ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తిరుగులేని జనాకర్షణ శక్తితోపాటు కింది నుంచి పైదాకా పార్టీ కార్యకర్తలు, నాయకులు అకుంఠిత దీక్ష, అంకితభావంతో చేసిన కఠోర కృషి.. ఎన్‌డీఏ ప్రభుత్వం చేపట్టిన పేదలు, రైతులు, మహిళల అనుకూల పథకాలు, సామాజిక సమీకరణాలు బిజెపి ఘనవిజయానికి కారణమయ్యాయి. ముఖ్యంగా పెద్దనోట్ల రద్దు రూపేణా గొప్ప ఆర్థిక సంస్కరణకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో హిందీ హృదయసీమలో జరిగిన ఈ ఎన్నికల్లో బిజెపి అద్భుత విజయానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ ఎన్నికలను పెద్దనోట్ల రద్దు నిర్ణయంపై ప్రజాభిప్రాయ సేకరణగా భావించాలని పలువురు రాజకీయ, మీడియా విశ్లేషకులు నొక్కి చెప్పడమే అందుకు కారణం. ఆ నిర్ణయం బిజెపికి శరాఘాతమవుతుందని ఊహించిన, ఆశించిన విమర్శకుల నోళ్లకు ఇక తాళాలు పడినట్లే. అవినీతి, నల్లధనంపై ప్రభుత్వం ప్రకటించిన యుద్ధానికి ప్రజలు అపూర్వస్థాయిలో, సంపూర్ణ మద్దతు తెలియజేశారు. పెద్దనోట్లను రద్దు చేస్తూ గడచిన నవంబరు ఎనిమిదిన నిర్ణయం వెలువరించిన తరవాత పంచాయతీ నుంచి లోక్‌సభ వరకు జరిగిన దాదాపు ప్రతి ఎన్నికలోనూ బిజెపి విజయాలు సాధిస్తూ వచ్చింది. లోక్‌సభ, అసెంబ్లీలకు జరిగిన ఉప ఎన్నికలు కానీయండి, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, చండీగఢ్‌లలో జరిగిన మునిసిపల్ ఎన్నికలు కానీయండి- ప్రతిచోటా ప్రజలు


## అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు








తమ పూర్వీకుల ఘనత మీద బ్రతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు. - లాసన్

బిజెపికే పట్టం కట్టారు. తద్వారా పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని నిర్ద్వంద్వంగా బలపరచారు.

ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. జాతి మనోభావానికి అద్దం పడుతోంది. నీతిమాలిన ఎస్‌పీ–కాంగ్రెస్ కూటమిని, అనుభవలేమితో అడ్డగోలుగా వ్యవహరించిన దాని నాయకులను తిరస్కరించిన ప్రజలు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ పటిమ, విశ్వసనీయత, అనుభవశీలతకే పట్టం కట్టారు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా మూడు మోదీలకు ప్రజామోదం లభించినట్లయింది. అవి.. మూడ్ ఆఫ్ డెవలపింగ్ ఇండియా (ఎంఓడీఐ), మేకింగ్ ఆఫ్ డెవలప్‌డ్ ఇండియా (ఎంఓడీఐ), మోదీ నాయకత్వం!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 నుంచి ప్రజల మనస్తత్వంలో గొప్ప పరివర్తన తీసుకువచ్చారు. ఇప్పుడు అభివృద్ధికే అగ్ర ప్రాధాన్యం. అదే తమ కొత్త మతంగా భావిస్తున్నారు. కుహనా లౌకికవాదుల అసలు రంగును బయటపెడుతూ, దేశంలోని అన్ని వర్గాలనూ ఒక్క తాటి మీదకు తెచ్చే గొప్ప శక్తిగా మోదీ ఆవిర్భవించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రారంభించిన అనేక పేదల అనుకూల పథకాలు అట్టడుగు స్థాయిలో బ్రహ్మాండమైన ఫలితాలు ఇస్తున్నాయనేందుకు రుజువు.. ఎన్నికల్లో బిజెపికి లభించిన అపూర్వ జనాదరణే. ఉదాహరణకు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్లు ఇవ్వదానికి ఉద్దేశించిన ఉజ్వల్ యోజన ఉత్తర్ ప్రదేశ్ తదితర చోట్ల గొప్ప ప్రభావం చూపింది. ఈ పథకం కింద ఈ ఏడాది మార్చి 10 నాటికి దేశవ్యాప్తంగా మొత్తమ్మీద 1,89,07,427 కనెక్షన్లు ఇచ్చాం. అలాగే, ప్రధానమంత్రి ముద్రా యోజన కింద 6,53,32,419 రుణాలు మంజూరు చేశాం. దీని కింద చిన్న పారిశ్రామికవేత్తలకు రూ.10 లక్షల దాకా సూక్ష్మరుణాలు అందజేస్తున్నాం. మోదీ తమ ఉద్ధారకుడని ప్రజలు భావిస్తున్నారు.

ఉత్తర్ ప్రదేశ్‌లో బిజెపి ఓట్ల వాటా 2012లో 15 శాతం. అది ఇప్పుడు 40 శాతం మించిపోయింది. ఆ రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, వెనకబడిన తరగతులకు చెందినవారు సహా వివిధ వర్గాల విశ్వాసాన్ని మోదీ నాయకత్వంలోని బిజెపి చూరగొన్నదనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. 1980 తరవాత ఉత్తర్ ప్రదేశ్‌లో ఏ ఒక్క పార్టీ ఇంత భారీ మెజారిటీ పొందలేదు. దీన్ని బట్టి ఆ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిములు సైతం బిజెపికి మద్దతు ఇచ్చారని స్పష్టమవుతోంది. ఎస్‌పీ–కాంగ్రెస్ నీతిబాహ్యంగా జట్టు కట్టడం, ప్రత్యర్థులు ప్రధానమంత్రి మీద వ్యక్తిగత దాడులకు పాల్పడటం, పేలవమైన పరిపాలన, అభివృద్ధిరాహిత్యం, ఎస్‌పీ మూల విరాట్టు ములాయంసింగ్ యాదవ్ తెర వెనక్కి వెళ్లిపోవడం వంటి అంశాలు యూపీ ఓటర్లను ప్రభావితం చేశాయి. అందుకే, ఆ తరహాలో రాజకీయాలను వారు తోసిపుచ్చారు. బిజెపి జగన్నాథ రథ చక్రాల కింద బహుజన్ సమాజ్‌వాది పార్టీ సైతం నలిగి, మలిగి పోయింది. బీఎస్‌పీ ఎంత మాత్రం తేలిగ్గా తీసిపారేయలేని రాజకీయ శక్తి. కానీ, కుల మత రాజకీయాలు, అవినీతి ముద్ర కారణంగా ఆ పార్టీ 2014 లోక్‌సభ ఎన్నికల్లో, ఇప్పుడూ ఘోరంగా దెబ్బతింది.

బిజెపి అద్భుత విజయం, మా అభివృద్ధి అజెండాకు లభించిన బ్రహ్మాండమైన ప్రజామోదం. అవకాశవాద రాజకీయాలకు అది శరాఘాతం. ఎన్నికలు జరిగినవాటిలో దాదాపు 60 శాతం నియోజకవర్గాల్లో బిజెపి ప్రాబల్యం చాటుకొన్నట్లు ఫలితాలు తెలుపుతున్నాయి. బిజెపిని ఇదివరకు కేవలం జాతీయవాద పార్టీగానే పరిగణించినవారున్నారు. ఇప్పుడు ఇది సామాన్యుల పాలిట నిజమైన జాతీయ పార్టీగా అవతరించిందన్నది ఈ ఎన్నికల ఫలితాలు ఇస్తున్న సందేశం.

ప్రభుత్వ వ్యతిరేకత పంజాబ్ ఎన్నికలను ప్రభావితం చేసినట్లు కనిపిస్తోంది. కానీ, మణిపూర్‌లో బిజెపి అద్భుత ఫలితాలు సాధించింది. మణిపూర్ సీట్లలో బిజెపి వాటా 2012లో 2.12. అది ఇప్పుడు 36.2 శాతానికి చేరింది. మరోవైపు కాంగ్రెస్ ఓట్ల వాటా 2012లో 42.42 నుంచి ఇప్పుడు 35 శాతానికి పడిపోయింది. ఉత్తరాఖండ్‌లోనూ బిజెపి ఓట్ల వాటా 33.13 శాతం నుంచి 46.5 శాతానికి ఎగబాకింది. గోవాలో భాగస్వామ్య పక్షం వేరుపడిన దరిమిలా పూర్తి మెజారిటీ సాధించలేకపోయినప్పటికీ.. బిజెపి 32.5 శాతం ఓట్లు పొందింది. 28.4 శాతం ఓట్లు పొందిన కాంగ్రెస్‌కు బిజెపి కన్నా ఎక్కువ సీట్లు లభించాయి. మహారాష్ట్ర వాది గోమంతక్ పార్టీ 11.7 శాతం ఓట్లు పొందగా, అదిగో అధికారం అంటూ గొప్పకు పోయిన ఆమ్ ఆద్మీ పార్టీకి లభించిన ఓట్లు 6.1 శాతం మాత్రమే. ముందు అసోం, ఇప్పుడు మణిపూర్... ఇలా ఈశాన్య రాష్ట్రాల్లోకి బిజెపి బ్రహ్మాండంగా చొచ్చుకువెళుతుండటం విశేషం.

ఉత్తర్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ముందు నుంచే తీవ్ర నిరాశా, నిస్పృహల్లో కూరుకుపోయింది. షీలా దీక్షిత్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థి అని ప్రకటించిన కాంగ్రెస్, ఎస్‌పీ నుంచి ఆహ్వానం అందడమే తరువాయి ఆమెను పక్కనపెట్టి ఆ పార్టీతో చేతులు కలిపింది. ఈ తరహా అవకాశవాదాన్ని ప్రజలు ఆమోదించలేదు. ఇప్పటికే మనుగడ కోసం పోరాటం సాగిస్తున్న కాంగ్రెస్, ఇప్పుడిక మరింత సంక్షోభంలో చిక్కుకుపోయింది. పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ ఘనతే తప్ప, అందులో రాహుల్‌గాంధీ గొప్పతనమేదీ లేదని రాజకీయ పరిశీలకులు తేల్చేశారు. కాంగ్రెస్ ప్రస్తుత నాయకత్వం భవితవ్యంపై ఇక నీలినీడలు పరచుకొన్నట్లే. ఆ పార్టీ ఇన్నేళ్లుగా కొన సాగిస్తున్న విధానాలనూ ఇక మార్చుకొనక తప్పదు. దేశం వివిధ ప్రాంతాల్లోకి చొచ్చుకు వెళ్లగలనని ఆశించిన ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం నేలబారు రాజకీయాలు, ఢిల్లీలో పాలన వైఫల్యం కారణంగా చెప్పుకోదగ్గ స్థాయి విజయాలు సాధించలేకపోయింది. బిజెపి అద్భుత విజయం, మా అభివృద్ధి అజెండాకు లభించిన బ్రహ్మాండమైన ప్రజామోదం. అవకాశవాద రాజకీయాలకు అది శరాఘాతం. ఎన్నికలు జరిగినవాటిలో దాదాపు 60 శాతం నియోజకవర్గాల్లో బిజెపి ప్రాబల్యం చాటుకొన్నట్లు ఫలితాలు తెలుపుతున్నాయి. బిజెపిని ఇదివరకు కేవలం జాతీయవాద పార్టీగానే పరిగణించినవారున్నారు. ఇప్పుడు ఇది సామాన్యుల పాలిట నిజమైన జాతీయ పార్టీగా అవతరించిందన్నది ఈ ఎన్నికల ఫలితాలు ఇస్తున్న సందేశం. అభివృద్ధికి, సుపరిపాలనకు లభించిన ప్రజామోదమిది. మోదీ వెంట నడవాలన్న ప్రజల అభిమతం ఈ ఎన్నికల ఫలితాల ద్వారా వెల్లడైంది. ■

ఆధునిక వైద్యం శరీరాన్ని స్వస్థత పరచాలని చూస్తున్నది మనస్సూ, శరీరం ఒక్కటే... మనస్సును వదిలేసి చేసే వైద్యం తీవ్ర పొరపాటు. - ప్లేటో

# 'నూతన భారత్' కనిపిస్తుంది

అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో చారిత్రక విజయం పురస్కరించుకొని మార్చి 12న ఢిల్లీ బిజెపి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మోదీ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆ ప్రసంగంలోని ముఖ్యాంశాలను ఆయన మాటల్లోనే చూద్దాం.

"అయిదు రాష్ట్రాల ఎన్నికలు, మరీ ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ఎన్నికలు భారత్‌కు సరికొత్త దిశ, శక్తి, స్ఫూర్తినివ్వడానికి దోహదపడ్డాయి. ఈ ఫలితాల ద్వారా నేను కొత్త భారత్‌ను సరికొత్త రూపంలో చూస్తున్నాను. ఈ దేశంలో పేదలు తమకోసం ఏదో ఒకటి అడగడానికి బదులు తమకు కొత్త అవకాశాలు అన్వేషించుకోవడానికి ప్రయత్నించడం సరికొత్త పరిణామం. ఇది నవ భారత రూపం."

"అమిత్‌భాయ్ పార్టీ అధ్యక్షుడి రూపంలో బిజెపిని ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా నిలబెట్టారు. ఎన్నికల్లో గెలవడం ఒక ఎత్తు. కానీ ప్రజాస్వామ్యయుతంగా సమాజంలోని ప్రతి శక్తిని కలుపుతూ, ప్రతి భూభాగానికి బిజెపిని తీసుకెళ్లడం ప్రజాస్వామ్యానికి చేసే అతిపెద్ద సేవగా భావించాల్సి ఉంటుంది. అందువల్ల దేశానికి ఎంతోకొంత చేయాలన్న సంకల్పంతో ముందుకెళ్లాలి. 125 కోట్ల మంది ప్రజలను కలుపుకొని నవభారత్ రూపకల్పనకు ముందుకు కదలాలి. 2022 నాటికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లవుతున్న సందర్భంగా దేశాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్లే సంకల్పంతో ముందుకెళ్లాలి."

"ప్రజాస్వామ్యంలో ప్రతి పరిణామం తీవ్ర ప్రభావాన్ని చూపుతూ పోతుంది. మన దేశంలో ఓటింగ్ శాతం పెరుగుతూ పోతోంది. విభిన్న రాజకీయ పార్టీలున్నప్పటికీ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకెళ్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇదో గొప్ప శుభ సంకేతం. విజయానికి ఎన్నో కారణాలుంటాయి. కానీ అంచనాలకు అందని భారీ ఓటింగ్ తర్వాత ఊహించని భారీ విజయం సంభవించినప్పుడు దాని గురించి విశ్లేషించడం రాజకీయ పండితులకు కష్టంగా ఉంటుంది."

"చెట్టు ఎంతపెద్దదైనా కావొచ్చు, కానీ ఎన్ని కాయలు కాస్తే అంత కిందికి ఒంగుతుంది. ప్రకృతి మనకు ప్రేరణనిస్తుంది. అధికారం అంటే



పదవి కాదు. సేవ చేయడానికి వచ్చిన దక్కిన అవకాశం. ఈ నినాదంతో మనం ముందుకెళ్లాలి."

"ఇది పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శతజయంతి సంవత్సరం. ఉత్తర్‌ప్రదేశ్ ఆయన కర్మభూమి. ఈ సంవత్సరం ఇంత భారీ ఆశీర్వాదం లభించడం మన సౌభాగ్యం. ఆయన అంత్యోదయ ఆలోచనలను, పేదల సంక్షేమాన్ని సాకారం చేయాలి."

"పేదల సమర్థత గురించి నాకు తెలుసు. వారి శక్తిని గుర్తించగలను. దేశ భవిష్యత్తు నిర్మాణంలో పేదలకు ఎంత అధికంగా అవకాశం లభిస్తే దేశం అంత వేగంగా ముందుకెళ్తుంది. పేదలకు విద్య లభిస్తే సమాజంలో భారీ మార్పులు వస్తాయి. వారికి ఎంత ఎక్కువ అవకాశాలు కల్పిస్తే దేశానికి అంత ఎక్కువ చేసి చూపిస్తారు. ఈ దేశ శక్తి పేదలే."

"ఈ రోజు మధ్యతరగతి ప్రజలు చాలాభారం భరించాల్సి వస్తోంది. మొత్తం ఆర్థిక భారం మధ్య తరగతి వారే భరిస్తున్నారు. వారిపై భారం తగ్గాలి. ఒకసారి పేదలకు వారి భారాన్ని ఎత్తుకొనే శక్తి వస్తే దేశంలోని మధ్యతరగతి ప్రజలపై ఉన్న భారం దానంతటఅదే తగ్గిపోతుంది. ఈ కొత్త అర్థశాస్త్ర రూపాన్ని నేను నవ భారతంలో చూస్తున్నా. పేదల కొత్త శక్తి, మధ్య తరగతి కలలను సమ్మిళితం చేస్తే ఈ దేశం కొత్త ఎత్తులకు వెళ్లకుండా ఎవ్వరూ ఆపలేరు."

"నేను ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పనిచేసే మనిషిని కాదు. నా మనసులో 125 కోట్ల మందితో కూడిన భారత్ ఉంది. ఈ 75 ఏళ్లలో ఎంతోమంది ప్రధానులు, ముఖ్యమంత్రులు ఎవరికి తోచిన విధంగా, ఎవరి శక్తిమేరకు వారు పనిచేశారు. అందరి పనినీ మనం గౌరవిస్తాం."

"2022కి ఇంకా అయిదేళ్ల సమయం ఉంది. 125 కోట్ల మంది ప్రజల్లో ప్రతి ఒక్కరూ ఏటా వ్యక్తిగత జీవితంలో ఏదో ఒక సంకల్పం తీసుకొని 2022 నాటికి పూర్తి చేసుకోగలగితే ఈ దేశం వెనుకబడటం అన్న సమస్యే ఉత్పన్నం కాదు. 2022 నాటి భారత్ కలలను సాకారం చేయడానికి దేశ ప్రజలు అభివృద్ధి ఉద్యమాన్ని నడపాలి. అందులో ప్రతి మనిషి భాగస్వామి కావాలి."

"ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం మెజార్టీ ఆధారంగా ఏర్పడినా అందరి ఆమోదంతోనే నడుస్తుంది. బిజెపి ప్రభుత్వం ఓటేసిన వాళ్లతో పాటు, ఓటేయని వాళ్లది కూడ. కలిసి నడిచేవారితో పాటు, ఎదురునిలిచే వారిది కూడా. భేదభావాలు చూపాల్సిన అవసరంలేదు. బిజెపికి అలాంటి ఉద్దేశం కూడా లేదు. ఓటన్నది ఎన్నికల వరకే. ఒకసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అది ఆ రాష్ట్ర ప్రజలందరిది అవుతుంది. అందర్నీ కలుపుకొని ముందుకెళ్తుంది. ఈ పవిత్ర ఆలోచనతో మేం పనిచేస్తాం."

"భారత్‌లో ప్రతి పండగ ఒక సందేశాన్ని తీసుకొస్తుంది. వ్యక్తి జీవనంలోకానీ, సమాజ జీవనంలో కానీ, జాతి జీవనంలోకానీ చెడును పరిహరించి మంచికి చోటు కల్పించి ముందుడుగు వేసేందుకు ప్రతి ఉత్సవం మనకు అవకాశం కల్పించాలని మనం పదేపదే స్మరించుకుంటాం. ఈ హోలీ సందర్భంగానూ మనలో కానీ, మన సామాజిక జీవనంలో కానీ, జాతి జీవనంలో కానీ ఏవైనా లోపాలుంటే సరిదిద్దుకొని ముందడుగు వేస్తామని సంకల్పం తీసుకోవాలి. ప్రతి పర్వదినం నాడు ఈ సంకల్పాన్ని స్మరించుకోవాలి. ఈ హోలీ పర్వదినం మనందరికీ శక్తినివ్వాలి. తద్వారా మంచిని తీసుకొని మానవ జాతి సంక్షేమం కోసం ముందుకు వెళ్దాం."

–జనసందేశ్ ప్రతినిధి



ప్రతిభా పాటవాలు సూర్య కిరణాలవలె విస్తరిస్తాయి. అవి కేంద్రీకృతమైతే ప్రకాశిస్తాయి. – స్వామి వివేకానంద

# మోదీ పనితీరుకు ఆమోదముద్ర

అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు చోట్ల బిజెపికి మద్దతుగా ఓటర్లు తీర్పు నివ్వడం ప్రధాని మోదీపై పేదలు పెట్టుకున్న నమ్మకానికి ప్రతీక అని ఆ బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా పేదప్రజలు ప్రధాని మోదీతో పెనవేసుకుపోయారన్నారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశానికి లభించిన అత్యంత ప్రజాదరణ కలిగిన నేత ప్రధాని మోదీ అంటూ అమిత్ షా అభివర్ణించారు.

ఎన్నికల ఫలితాల అనంతరం అమిత్ షా మాట్లాడుతూ... “యూపీ, ఉత్తరాఖండ్‌లలో 3/4 వంతు మెజార్టీ ఇచ్చారు. మణిపూర్, గోవాల్లోనూ బిజెపి సౌకర్యవంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. పంజాబ్‌లో మా కూటమి ఓటమిని వినమ్రంగా స్వీకరిస్తున్నాం. గత రెండున్నరేళ్లలో మోదీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేశారు. ఆయన పనితీరుకే ప్రజలు ఆమోదముద్ర వేశారు. స్వాతంత్ర్యానంతరం మనదేశంలో అత్యంత గొప్ప ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ ఎదిగిన విషయం ప్రతిపక్షాలు సైతం అంగీకరించాల్సిన నిజం” అని అన్నారు. పెద్దనోట్ల రద్దు, ఉజ్వల, జన్‌ధన్, మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామాలకు విద్యుత్తు సరఫరా లాంటివి చూడటానికి చిన్నవిగా కనిపించినా మోదీ నిబద్ధతకు అద్దం




పట్టాయన్నారు. మోదీ నిబద్ధత, కోట్లాది కార్యకర్తల శ్రమ ఫలితమే ఈ విజయంమని, ఇకమీదట పనితీరు ఆధారిత రాజకీయాలు వస్తాయని చెప్పారు. యూపీని రెండంకెల వృద్ధి సాధించేలా కృషి చేస్తామన్నారు. మాయావతి ఈవీఎంలపై చేసిన వ్యాఖ్యలను బట్టి ఆమె మానసిక స్థితిని అర్థంచేసుకోగలననీ.. ఆ అంశంపై తానేమీ స్పందించనన్నారు.

## దేశం మార్పు కోరుకుంటోంది

దేశం మార్పు కోరుకుంటుందన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమైందని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. మోదీ అభివృద్ధి సంక్షేమ పథకాలపై నమ్మకంతో యూపీ ప్రజలు బిజెపిని గెలిపించారని అన్నారు. పెద్దనోట్ల రద్దుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పెద్ద ఎత్తున ప్రచారం చేసినా పేద ప్రజలు బిజెపికే మద్దతు ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. పేదల మద్దతు లేకుండా ఏ పని విజయవంతం కాదని, పేదరిక నిర్మూలనకు బిజెపి కృతనిశ్చయంతో ఉందన్నారు. దళితులు, మైనార్టీలు మా వైపే ఉన్నారన్న కాంగ్రెస్ నమ్మకాన్ని యూపీ ఓటర్లు వమ్ము చేశారని అన్నారు. దళితులు, మైనార్టీలు సైతం బిజెపికే మద్దతు తెలిపారన్నారు. ఇదే జోరుతో తెలంగాణలో కూడా బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని, గ్రామగ్రామానికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, మోదీ విధానాలను తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులను కోరారు. సర్వేలపైన నమ్మకం లేదన్న రాహుల్‌కు ఈ ఫలితాలనైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. తెలంగాణలోనూ రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని, జానారెడ్డి గారు ముఖ్యమంత్రి ఆశలను వదిలేసుకోవాలని, ఆ పార్టీ నాయకులు భ్రమల నుంచి బయటకు రావాలని సూచించారు. తెలంగాణలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపినే అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్, కమ్మీలకు కనువిప్పు కావాలి!

ఉత్తర ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనితీరుకు కొలమానమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ అన్నారు. మోదీ పట్ల ప్రజలకున్న విశ్వాసం, నమ్మకాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఉత్తర ప్రదేశ్, ఇతర ప్రాంతాల విజాయలిచ్చిన స్ఫూర్తితో తెలంగాణలో కూడా అవే ఫలితాలు సాధిస్తామని అన్నారు. ఇందుకు మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్తామని చెప్పారు. మోదీ నాయకత్వం పట్ల తెలంగాణలో ప్రజలకు అచంచల విశ్వాసం, నమ్మకం ఉన్నాయని, ఇక్కడ ఎన్నికలు ఎప్పుడు జరిగినా టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో కులాల వారీగా, మతాల వారీగా ఓట్లు రాబట్టుకోవడానికి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా ప్రజలు అభివృద్ధికే మొగ్గు చూపి బిజెపిని గెలిపించడాన్ని స్వాగతించారు. ముస్లింలు కూడా బిజెపి వైపు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇకనైనా మతపరమైన అంశాలతో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచనకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ స్వస్తి పలకాలని అన్నారు. మన రాష్ట్రంలోనూ టీఆర్ఎస్ మతం పేరుతో ఓట్లు రాబట్టుకోవాలన్న దురాలోచనతో రాజ్యాంగ విరుద్ధమైన మతపరమైన రిజర్వేషన్లను తెరమీదకు తీసుకొస్తుందని, అయితే రాజకీయ లబ్ధి పొందాలన్న వారి కుట్రలను ఉత్తర ప్రదేశ్ ప్రజల వలే తెలంగాణ ప్రజలు కూడా భగ్నం చేస్తారని జోస్యం చెప్పారు. రాజ్యాంగ విరుద్ధమైన, మతపరమైన రిజర్వేషన్లను మానుకొని నరేంద్రమోదీ తీసుకుంటున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం కావాలని హితవు పలికారు. ఈ ఎన్నికలతోనైనా కాంగ్రెస్‌తో పాటు వామపక్షాలకు కనువిప్పు కలగాలని, అడ్డం పడకుండా మోదీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సైనికుల మనోభావాలను సైతం దెబ్బతీస్తూ రాజకీయ ప్రయోజనాలే తమకు ప్రాధాన్యమని భావించడాన్ని ప్రజలు అసహ్యించుకున్నారని లక్ష్మణ్ అన్నారు.




# పెద్ద పార్టీనా..? మెజారిటీ కూటమా?

కాంగ్రెస్ అతి చేస్తోంది. గోవాలో ప్రజా తీర్పును బిజెపి అక్రమంగా కాజేసిందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. సుప్రీంకోర్టుకెక్కినా ఆ పార్టీకి ఫలితం దక్కలేదు. లోక్‌సభలో కూడా ఈ విషయాన్ని లేవనెత్తడానికి ప్రయత్నించింది. ఇంతకీ... వాస్తవం ఏమిటి..?

గోవా శాసనసభ ఎన్నికలలో కచ్చితమైన ఫలితం వెలువడలేదు. ఏ పక్షానికీ మెజారిటీ రాలేదు. ఇలాంటి స్థితిలో సహజంగానే ఎన్నికల తర్వాత కూటములు ఏర్పడతాయి. ఒక కూటమి ఏర్పాటు చేసి 40 మంది గల సభలో తమకు 21 మంది సభ్యుల మద్దతు ఉందని బిజెపి గవర్నర్‌కు తెలియజేసింది.

ఈ సభ్యులందరూ గవర్నర్ ఎదుట హాజరై బిజెపి కూటమికి మద్దతు ఇస్తున్నట్లు లేఖ సమర్పించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ గవర్నర్‌కు చెప్పలేదు. ఆ పార్టీకి 17 మంది సభ్యుల మద్దతు మాత్రమే ఉంది. 21 మంది శాసనసభ్యుల మద్దతు ఉన్న మనోహర్ పారికర్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించినందుకు కాంగ్రెస్ నిరసన తెలియజేసింది. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని ఆక్రోశించింది. 21 మంది సభ్యుల మద్దతు ఉంది గనక ప్రభుత్వం ఏర్పాటు చేస్తానని మనోహర్ పారికర్ చెప్పిన తర్వాత 17 మంది సభ్యుల మద్దతు మాత్రమే ఉన్న పక్షాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నర్ ఆహ్వానించే అవకాశమే లేదు. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకోవడానికి అనేక పూర్వోదంతాలు ఉన్నాయి.

**అరుణ్ జైట్లీ**
కేంద్ర ఆర్థిక మంత్రి



- 2005లో జార్ఖండ్‌లో మొత్తం 81 స్థానాలు ఉంటే బిజెపి 30 సీట్లు గెలుచుకుంది. జె.ఎం.ఎం. నాయకుడికి తన పార్టీకి చెందిన 17 మందితో పాటు మరి కొంత మంది సభ్యుల మద్దతు ఉంది. అందుకని ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించారు.
- 2002లో జమ్ము-కశ్మీర్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో నేషనల్ కాన్ఫరెన్స్ తరఫున 28 మంది ఎన్నికయ్యారు. కాని 15 మంది సభ్యులున్న పి.డి.పి. 21 మంది సభ్యులున్న కాంగ్రెస్ కూటమిని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించారు.

> **"కొన్ని సందర్భాలలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీకి లేదా కూటమికి చెందని ఎంపీలు మద్దతు ఇచ్చే పక్షం సభ్యుల సంఖ్య అతి పెద్ద పార్టీగా అవతరించిన పక్షానికన్నా ఎక్కువగా ఉండవచ్చు. ఎవరికి ప్రధానమంత్రి బాధ్యతలు అప్పగించాలి అని నిర్ణయించేటప్పుడు రాష్ట్రపతి ఎవరికి ఎక్కువ మంది సభ్యుల మద్దతు ఉంది అని చూస్తారు."**

- 2013లో ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో బిజెపికి 31 స్థానాలు దక్కాయి. కాని 28 సీట్లు గెలుచుకున్న ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్ మద్దతు సమకూరినందు వల్ల ఆమ్ ఆద్మీ పార్టీకే ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారు.

ఇలాంటి ఉదంతాలు 1952లో మద్రాసులోనూ, 1967లో రాజస్థాన్‌లోనూ, 1982లో హర్యానాలోనూ ఉన్నాయి.

అతి పెద్ద రాజకీయ పక్షం, వివిధ పార్టీలతో కూటమి మధ్య దేనికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలన్న విషయంలో అప్పటి రాష్ట్రపతి సమాధానం చెప్పారు. 1988లో ఆయన లోక్‌సభలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బిజెపి పక్ష నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయిని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించారు. "ఏ పార్టీకి గాని లేదా ఎన్నికలకు ముందు ఏర్పడిన కూటమికి కాని మెజారిటీ రాని పక్షంలో మనదేశంలో రాజ్యాధిపతి, ఇతర దేశాలలో రాజ్యాధిపతులు గానీ ఎక్కువ మంది సభ్యులున్న పక్షానికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇస్తారు. అయితే అలా ప్రధానమంత్రులు అయ్యే వారు నిర్ణీత గడువులోగా లోక్‌సభ వేదిక మీద తమ బలాన్ని నిరూపించుకోవాలి. అయితే ఈ సూత్రం అన్ని వేళల్లోనూ పని చేయకపోవచ్చు. ఎందుకంటే కొన్ని సందర్భాలలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీకి లేదా కూటమికి చెందని ఎంపీలు మద్దతు ఇచ్చే పక్షం సభ్యుల సంఖ్య అతి పెద్ద పార్టీగా అవతరించిన పక్షానికన్నా ఎక్కువగా ఉండవచ్చు. ఎవరికి ప్రధానమంత్రి బాధ్యతలు అప్పగించాలి అని నిర్ణయించేటప్పుడు రాష్ట్రపతి ఎవరికి ఎక్కువ మంది సభ్యుల మద్దతు ఉంది అని చూస్తారు," అని నాటి రాష్ట్రపతి నారాయణన్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం 40 మంది శాసనసభ్యులున్న గోవాలో 21 మంది సభ్యులున్న ఒక నాయకుడు మాత్రమే ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఈ 21 మంది మనోహర్ పారికర్‌ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. 17 మంది సభ్యుల మద్దతు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేయలేదు. తమ పక్షం నాయకుడినీ ఎన్నుకోలేదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్‌ను ఎలా ఆహ్వానిస్తారు? ■





**చేయడానికి చాలా సమయం పట్టేలా ఉందంటూ యువత వదిలిపెట్టిన పనిని చేయడానికి వృద్ధాప్యం సిద్ధమవుతుంది. - సోమర్‌సెట్ మామ్**

సంస్థాగతం

# సర్వజనామోద నాయకుడు మోదీ

## మార్చి 12న ఢిల్లీలో సమావేశమైన బిజెపి పార్లమెంటరీ బోర్డు ఆమోదించిన తీర్మానం

### శాసనసభల ఎన్నికల పరిణామాలు

కొన్ని రాష్ట్రాల శాసనసభలకు ఇటీవల జరిగిన ఎన్నికలలో బిజెపికి అఖండ విజయం సాధించి పెట్టినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సమావేశమైన బిజెపి పార్లమెంటరీ బోర్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసింది. కోట్లాది మంది ప్రజల విశ్వాసం పొందినందు వల్ల, విజయం కోసం తీవ్రంగా కృషి చేసినందు వల్ల, నిస్వార్థంగా శ్రమించినందు వల్ల, దూరదృష్టితో ఆలోచించి పేదలకు ప్రయోజనకరమైన విధానాలు రూపొందించి నందు వల్ల ఈ విజయం సాధ్యమైంది. ఈ విజయం వల్ల నరేంద్ర మోదీ సర్వజనామోదం పొందిన నాయకుడిగా అవతరించారు.

ఈ విజయాన్ని బిజెపి పార్లమెంటరీ బోర్డు అపూర్వమైందిగా భావిస్తోంది. సమాజంలోని సకల రాజకీయ, సామాజిక శక్తులను ఏకం చేసి సంకుచిత రాజకీయాలను, విచ్ఛిన్నకర రాజకీయాలకు తావివ్వకుండా పేదలు, సంపన్నులు, నగరవాసులు, గ్రామీణులు సహా అన్ని వర్గాలను నరేంద్ర మోదీ ఏకం చేసినందు వల్లే ఈ విజయం సాధ్యమైంది. ప్రధానమంత్రి మోదీ నాయకత్వం ఇప్పుడు దేశమంతటా విస్తరించింది. బిజెపికి దేశవ్యాప్తంగా విజయాలు సమకూరడం చూస్తే మూడేళ్ల మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆమోదించారనడానికి నిదర్శనం. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ (అందరితో కలిసి, అందరి అభివృద్ధి) నినాదంతో మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా సామాజిక, మతపరమైన, రాజకీయమైన భేదభావం లేకుండా జన సంక్షేమం కోసం కృషి చేస్తోంది.

గత మూడు సంవత్సరాల కాలంలో మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసింది. ఈ విజయం సాధించినందుకు పార్లమెంటరీ బోర్డు ప్రధాని మోదీని అభినందిస్తోంది. పెద్ద నోట్ల రద్దు, ఉజ్వల పథకం, విద్యుత్ సరఫరా, పంటల బీమా, ముద్రా పథకం, ఇంటింటికి మరుగు దొడ్డి వంటి పథకాల అమలు వల్ల పేదలను ఆర్థికంగా సాధికారితులను చేయగలిగారు. నిర్ణయాత్మక మైన, పేదల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను అమలు చేయడం, పారదర్శక పాలన అందించడం, అవినీతికి చోటివ్వకపోవడం ద్వారా బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగింది.

బిజెపి అధ్యక్షుడు అమిత్ షాకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తోంది. సామాజిక వర్గాలను సంఘటితం చేయడంలో అమిత్ షా అద్వితీయమైన ప్రతిభ కనబరిచారు. అమిత్ షా నేతృత్వంలో బిజెపి సామాజికంగానూ, భౌగోళికంగానూ దేశమంతటికీ విస్తరించింది. పార్టీ ప్రభావం అమితంగా పెరిగినందు వల్లే ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో గతంలో ఎన్నడూ లేనంత విజయం సాధించగలిగింది. గోవా, మణిపూర్ రాష్ట్రాలలో కూడా బిజెపికి మంచి ఫలితాలే దక్కాయి. మణిపూర్‌లో బిజెపికి ఇంతకు ముందు రెండు శాతం ఓట్లు వస్తే ఇప్పుడు అది 29 శాతానికి పెరిగింది. ఇది ప్రత్యేకంగా పేర్కొనాల్సిన అంశం. ఈ రాష్ట్రాలలో బిజెపి ఇంత మంచి ఫలితాలు ఇంతకు ముందు ఎప్పుడూ సాధించలేదు. ఈ రాష్ట్రాలలో బిజెపికి మిగతా పార్టీలకన్నా ఎక్కువ శాతం ఓట్లు వచ్చాయి. ఈ రాష్ట్రాలలో నిరుపేదలు బిజెపి పట్ల విశ్వాసం ప్రకటించారు.

కార్యకర్తలందరికీ పార్టీ అభినందనలు తెలియజేస్తోంది. ఈ కార్యకర్తలు బిజెపి అధ్యక్షుడు అమిత్ షా నాయకత్వంలో పోలింగ్ కేంద్ర స్థాయి నుంచి ఎంతో శ్రమపడి విజయానికి కారకులయ్యారు.

ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో బిజెపికి నాలుగింట మూడు స్థానాలు సాధించ గలిగినందుకు ఆ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తామని పార్లమెంటరీ బోర్డు హామీ ఇస్తోంది. ప్రజలు సమకూర్చిన అపూర్వ విజయాన్ని బిజెపి వినమ్రంగా స్వీకరిస్తోంది. ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని పటిష్ఠం చేస్తూ, పేదల సంక్షేమం కోసం పాటు పడుతూ ప్రజల ఆమోదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలని బిజెపి పార్లమెంటరీ బోర్డు ఆశిస్తోంది.

### ఛత్తీస్‌గఢ్ దాడి మృతులకు శ్రద్ధాంజలి

సి.ఆర్.పి 219వ బటాలియన్‌కు చెందిన జవాన్లపై నక్సలైట్ల దాడిలో అమరులైన 12 మంది సిబ్బందికి బిజెపి పార్లమెంటరీ బోర్డు శ్రద్ధాంజలి ఘటిస్తోంది. దేశ రక్షణలో నిమగ్నమైన భద్రతా దళాలు ప్రాణాలను లెక్క చేయకుండా తమ విధి నిర్వహించడం దేశానికే గర్వకారణం. నక్సలైట్ల దాడి పిరికితనంతో కూడినదని బిజెపి పార్లమెంటరీ బోర్డు భావిస్తోంది. నక్సలైట్ల దాడి కేవలం ఖండించ దగింది మాత్రమే కాదు, అమానవీయ మైనది కూడా. ప్రాణత్యాగం చేసిన భద్రతా దళాల కుటుంబాలకు బిజెపి పార్లమెంటరీ బోర్డు ప్రగాఢ సంతాపం తెలియజేస్తోంది. నక్సలైట్ల హింసోన్మాదాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటు న్నాయి. ఈ చర్యల వల్ల నక్సలైట్ల రాజ్యాంగ విరుద్ధ చర్యలకు అడ్డకట్ట వేయడం సాధ్యమవుతుంది.

–జనసందేశ్ ప్రతినిధి



మార్చి 9న బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. యూనివర్సిటీ హాస్టల్లో విద్యార్థుల అవస్థలను స్వయంగా తెలుసుకున్నారు. విద్యార్థులకు కనీసం బాత్‌రామ్ సదుపాయాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.




# నోట్లరద్దుపై మూతపడ్డ విమర్శకుల నోళ్లు

పరివర్తన సాధించగలరన్న ఆశతో 2014లో భారత ప్రజలు నరేంద్ర మోదీని ప్రధానిగా ఎన్నుకున్నారు. అంతకుముందు పదేళ్ల యూపీఏ పాలన అవినీతి కుంభకోణాలకు ఆలవాలమైంది. దుష్పరిపాలన, ఉదాసీనతతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. అనాటి పరిస్థితితో పోలిస్తే ప్రస్తుత పారదర్శకమైన, బాధ్యతా యుతమైన ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ మెరుగ్గా కనిపిస్తోంది. అందుకే ప్రధానమంత్రి మీద, బిజెపి మీద ప్రజలకు నమ్మకం కుదిరింది. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో బిజెపి సాధించిన అఖండ విజయం, గోవా, మణిపూర్ రాష్ట్రాలలో బిజెపిపై ప్రజలు ఉంచిన నమ్మకం ప్రధాన మంత్రి ఉదాత్త ఆశయాలమీద ప్రజలు వ్యక్తం చేసిన అపూర్వమైన మద్దతుకు సంకేతం. ఇది పెద్ద నోట్ల రద్దును ప్రజలు సమర్థించారనడానికి నిదర్శనం.

నల్లధనానికి, అవినీతికి వ్యతిరేకంగా తీసుకుంటున్న అనేక చర్యలలో భాగంగా ప్రధానమంత్రి నవంబర్ 8న విప్లవాత్మకమైన రీతిలో పెద్ద నోట్లను రద్దును ప్రకటించారు. ఇది అవినీతికి, నల్లధనానికి, తీవ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న చర్య. దేశం మేలు కోసం స్వల్ప కాలం ఇబ్బందిని ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధపడ్డారు. ఒక్కోసారి కఠినచర్య తప్పదని ప్రజలు గ్రహించారు.

నోట్ల రద్దు దేశ భద్రతకు ముప్పు తెస్తున్న వారి నడ్డి విరిచింది. “నడుస్తుందిలే” అన్న విధానం చెల్లదని ప్రజలకు స్పష్టమైన సందేశం అందింది. పెద్ద మొత్తంలో బ్యాంకులలో జమ చేసిన ఖాతాలపై నిఘా కొనసాగుతోంది. అవినీతిపరులు, ఉన్నత స్థానాలలో ఉన్న వారు, సంపన్నులపై చర్య తీసుకోవడం లేదు అన్న ఫిర్యాదులకు నోట్ల రద్దుతో తెరపడింది. నిజాయితీపరులు విజయం సాధించారు. నిజాయితీ లేని వారు ఓడిపోయారు. నిజాయితీగా ఉండాలన్న ఉద్దేశం ఉన్నా చీకటి ఆర్థిక వ్యవస్థలో ఉండక తప్పని వారికి ఊరట కలిగింది. అనవసరమైన నిఘా లేకుండా నిజాయితీపరులు ప్రధాన స్రవంతిలో కలిసేందుకు మోదీ వారికి అవకాశం కల్పించారు. పన్నులకు సంబంధించిన వివిధ చట్టాలు, కార్మిక చట్టాల బెడద లేకుండా

**పీయూష్ గోయల్**
కేంద్ర ఇంధన వనరుల శాఖ మంత్రి



చేశారు.

నల్లధనం లావాదేవీలు స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో భాగం కావు. బ్యాంకుల ద్వారా, డిజిటల్ విధానంలో లావాదేవీలు జరిగితే పన్నులు సక్రమంగా చెల్లిస్తారు. ఆదాయాన్ని నిజాయితీగా ప్రకటిస్తారు. దీనివల్ల జీడీపీ పెరుగుతుంది. కొంతమంది వాదిస్తున్నట్టుగా ఇది జీడీపీని తగ్గించదు. పాత పద్ధతి ప్రకారం అయితే జిఎస్‌టి కూడా విజయవంతం అయ్యేది కాదు. ఎందుకంటే డబ్బు సమాంతర ఆర్థిక వ్యవస్థలోకి వెళ్లే అవకాశం ఉంది.

పన్నుల రాబడి పెరిగితే పేదలకు మరింత సహాయం చేయవచ్చు. జాతి వనరులపై వారికే

**ప్రధానమంత్రి మీద, బిజెపి మీద ప్రజలకు నమ్మకం కుదిరింది. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో బిజెపి సాధించిన అఖండ విజయం, గోవా, మణిపూర్ రాష్ట్రాలలో బిజెపిపై ప్రజలు ఉంచిన నమ్మకం ప్రధాన మంత్రి ఉదాత్త ఆశయాలమీద ప్రజలు వ్యక్తం చేసిన అపూర్వమైన మద్దతుకు సంకేతం. ఇది పెద్ద నోట్ల రద్దును ప్రజలు సమర్థించారనడానికి నిదర్శనం.**

మొదటి హక్కు ఉంటుంది. దీనివల్ల నిజాయితీపరులపై పన్నుల భారం తగ్గుతుంది. తాజా బడ్జెట్‌లో పన్నులు తగ్గించడాన్ని గమనించవచ్చు. నోట్ల రద్దు వల్ల దేశంలోని మొత్తం కార్మికులలో 92 శాతంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు ఎక్కువ మేలు కలుగుతుంది. వారికి వేతనాలు నగదు రూపంలో చెల్లిస్తారు కాబట్టి చాలామందికి కనీస వేతనాలు, ఇఎస్ఐ పథకం కింద ఆరోగ్య సదుపాయాలు, పింఛన్, భవిష్య నిధి వంటివి అందవు. వారికి ఉపాధి కలిగించిన విషయం లెక్కల్లో చేరదు. ఆర్థిక వ్యవస్థను నగదురహితం చేయడం వల్ల, ఎలక్ట్రానిక్ పద్ధతి అనుసరించడం వల్ల వారు గౌరవ ప్రదంగా, సురక్షితంగా జీవించగలుగుతారు. కనీస వేతనాలు అందుతాయి. కనీస వేతనాలను ఇటీవలే అన్ని రంగాలలోనూ 42శాతం పెంచారు. దీనికి తోడు ఆరోగ్య సదుపాయాలు, భద్రత, వృద్ధాప్య ప్రయోజనాలు సమకూరుతాయి. ఇది గత 70 ఏళ్లలోనూ సాధ్యం కాలేదు. చివరకు అసోంలోని తేయాకు తోటల్లో పనిచేసే వారికి, గుజరాత్‌లో పాలు సరఫరా చేసే వారికి, తమిళనాడులో జౌళి కార్మికులకు కూడా బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు అధిక వడ్డీ రేట్ల కారణంగా రుణాలు తీసుకోలేకపోతున్నాయి. ఈ రంగాలే అత్యధిక సంఖ్యాకులకు ఉపాధి కల్పిస్తాయి. కరెంట్ అకౌంట్/ పొదుపు ఖాతాల్లో డబ్బు చేరినందు వల్ల రుణాలు తీసుకోవడం తేలిక అవుతుంది. దీని వల్ల రుణాలపై వడ్డీ రేట్లు ఒక శాతం తగ్గింది. పెట్టుబడులు పెరిగి ఆదాయాలు, ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. డిసెంబర్ 31న ప్రధానమంత్రి గృహ నిర్మాణం కోసం రుణాలు తగ్గిస్తున్నట్టు ప్రకటించడం వల్ల ఇల్లు సమకూర్చుకోవడం సులువవుతుంది. సామాన్యులకు సొంతిల్లు అందుబాటులోకి వస్తాయి.

అన్నింటికీ మించి జీడీపీ వృద్ధి రేటు 7శాతం ఉన్నందు వల్ల భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా ఉంది. అనేక రంగాలు బాగా వృద్ధి సాధిస్తున్నాయి. ఈ అభివృద్ధి వల్ల మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి రైతులకు ప్రయోజనం కలుగుతుంది. పెద్ద నోట్ల రద్దు వల్ల వ్యవసాయరంగం దెబ్బతింటుందన్న భయాలు మటుమాయ్యాయి. చాలా సంవత్సరాల తర్వాత ద్రవ్యోల్బణం కూడా 3.17 శాతానికి తగ్గింది.

అయినప్పటికీ కొంత మంది “నిపుణులు”, ఆర్థికవేత్తలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అంతా మునిగిపోతుందని శాపనార్థాలు పెట్టారు. ప్రజలు, పెట్టుబడి పెట్టే వారిలో భయాందోళనలు వ్యాపింప చేయడానికి ప్రయత్నించారు. నవంబర్ 8 తర్వాత జరిగిన అన్ని ఎన్నికలలోనూ, ముఖ్యంగా ముంబై, గుజరాత్, చండీగఢ్, ఫరీదాబాద్‌తో పాటు వెనకబడి ఉన్న ఒడిషాలోనూ నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి విజయం సాధించింది.

# కొలువుదీరిన బిజెపి ప్రభుత్వాలు



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా మార్చి 19న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బిజెపి జాతీయాధ్యక్షుడు సమక్షంలో యోగి ఆదిత్యనాథ్ ప్రమాణ స్వీకారం చేశారు. 403 స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో 325 స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్, ఎస్పీ కూటమి కట్టినా.. బీఎస్పీ బరిలో దిగినా యూపీ ప్రజలు బిజెపినే అక్కున చేర్చుకున్నారు. అద్భుత విజయాన్ని అందించారు. దాదాపు దశాబ్దంన్నర తర్వాత యూపీలో బిజెపి ప్రభుత్వం ఏర్పడింది.



ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా మార్చి 18న త్రివేంద్ర సింగ్ రావత్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా అభిమానుల మధ్య ఉత్తరాఖండ్ ప్రభుత్వం కొలువుదీరింది. 70 స్థానాల ఉత్తరాఖండ్‌లో బిజెపి 57 స్థానాలు గెలుచుకొని తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించింది. అధికార కాంగ్రెస్‌ను మట్టికరిపించింది.



మార్చి 14న గోవా ముఖ్యమంత్రిగా బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా సమక్షంలో మనోహర్ పారికర్ ప్రమాణ స్వీకారం చేశారు. 40 స్థానాలున్న గోవాలో 13 స్థానాలతో బిజెపి రెండో స్థానంలో నిలిచింది. ఎన్సీపీ, ఎమ్జీపీ, స్వతంత్రులు బిజెపికే మద్దతు తెలిపారు. దీంతో గోవాలో బిజెపి ప్రభుత్వమే కొనసాగుతుంది. పారికర్ గోవా ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణం చేయడం విశేషం.



ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో తొలిసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడింది. మార్చి 16న ఎన్.బీరేన్ సింగ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా పాల్గొన్నారు. 60 స్థానాలున్న మణిపూర్‌లో 21 సీట్లతో రెండోస్థానంలోనే ఉన్నప్పటికీ టీఎంసీ, స్వతంత్రులు బిజెపికే మద్దతు తెలపడంతో బీరేన్ సింగ్ ప్రభుత్వం కొలువుదీరింది.

మా ప్రభుత్వానికి ప్రధాన మార్గదర్శ సూత్రం "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" (అందరితో కలసి, అందరి అభివృద్ధి)ను దేశవ్యాప్తంగా ఆమోదించారు. దీన్ని బట్టి నోబెల్ బహుమానం వచ్చిన వారు మాట్లాడేది సరైనదని అనుకోవాల్సిన పనిలేదు.

పెద్ద నోట్ల రద్దు వల్ల మరింత ఆధునికం అవుతాం. డిజిటల్ యుగంలోకి అడుగు పెడతాం. ఆర్థిక వ్యవస్థ నిజాయితీగా ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ప్రారంభించిన భీం యాప్ డిజిటల్ విధానంలో ముందుకెళ్లడానికి తోడ్పడుతుంది. జన్‌ధన్-ఆధార్-మొబైల్ అన్న మూడు డిజిటల్ విధానంలో ముందంజ వేయడానికి తోడ్పడింది. నగదు మీద ఆధారపడడం తగ్గుతుంది.

పెద్ద నోట్ల రద్దు వల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ప్రజలు అభ్యున్నతి సాధిస్తారు. జీడీపీ రేటు, పారదర్శకత, వ్యవస్థలో నిజాయితీ పెరుగుతుంది. కార్మికులకు భద్రత, యువకులకు ఉద్యోగాలు, చౌకగా రుణాలు అందుతాయి. రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. ఇల్లు కట్టుకోవడానికి రుణాలు అందుతాయి. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయాన్ని పేదలకు, అణగారిన వర్గాలకు ఖర్చు పెట్టొచ్చు. అన్నింటికన్నా మించి నిజాయితీగా ఉండే ప్రజల ముఖాల్లో చిరనవ్వు కనిపించింది. నోట్ల రద్దు దేశ ప్రయోజనాలు పరిరక్షించడానికి ఉపయోగపడుతుంది. ■

ముఖాముఖి

# విశ్వసనీయతే యూపీ విజయ రహస్యం



**రెండున్నరేళ్లలో మోదీ పాలనలో తీసుకొచ్చిన పథకాలు, కార్యక్రమాలే యూపీలో బిజెపిని గెలిపించాయని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిజెపి విశ్వసనీయతే విజయ రహస్యమని రిడిఫ్.కామ్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఈ ఇంటర్వ్యూలో విశ్లేషించారు.**

**ప్ర: యూపీలో బిజెపి ఘన విజయాన్ని 'మోదీ సునామి'గా అభివర్ణిస్తున్నారు?**

**జ:** మోదీజీ కెప్టెన్ లాంటి వారు. ముందుండి నడిపించే గొప్ప నాయకుడు. ఆయన ఎంతో ముమ్మరంగా, ధాటిగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కార్యకర్తలుగా మేము కూడా ప్రజల వద్దకు వెళ్లి మోదీజి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాం. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, వాటివల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించాం. మోదీజీ సందేశాన్ని మేము ప్రజల దగ్గరకు తీసుకువెళ్లాం. ఇది బాగా పనిచేసింది. ప్రజలు మేము చెప్పిన దాన్ని అర్థం చేసుకుని నిర్ణయం తీసుకున్నారు.

**ప్ర: బిజెపి 300 సీట్లకు పైగా గెలుచుకోడానికి నోట్ల రద్దు దోహదం చేసిందని మీరు భావిస్తున్నారా?**

**జ:** నోట్ల రద్దు ఒక్కటే బిజెపికి ఉపయోగపడలేదు, జనధన్ యోజన, ముద్ర యోజన, ఉజ్జ్వల్ యోజన, స్వచ్ఛ భారత్ వంటి ఎన్నో పథకాలు అమలవుతున్నాయి, చివరిగా వచ్చింది నోట్ల రద్దు. ఒక్క నోట్ల రద్దు మాత్రమే కాదు, ప్రభుత్వం పనిచేస్తున్న తీరు, అది ప్రవేశపెట్టిన పథకాలు మొత్తంగా అన్నీ పార్టీ విజయానికి దోహదం చేశాయి. నిజానికి నోట్ల రద్దు వల్ల సామాన్యులు పడిన ఇబ్బందులు బిజెపిని, మోదీని దెబ్బతీస్తాయని చాలా మంది భావించారు.

**ప్ర: నోట్ల రద్దు వల్ల నష్టం జరుగుతుందని పార్టీ ఏ దశలో అయినా భావించిందా? దాని ప్రభావం గురించి ఎప్పుడైనా ఆందోళన వ్యక్తమైందా?**

**జ:** అస్సలు లేదు. మేము క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాం. ప్రజలు ఈ చర్యను హర్షిస్తున్నారనే మేము గ్రహించాం. విశ్వసనీయమైన, ధైర్యసాహసాలు గల నాయకుడి కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని మేము గుర్తించాం. మోదీజీ ఒక్కరే కాదు, మొత్తం యంత్రాంగం సచ్ఛీలత, నిజాయితీపై వారికి నమ్మకం ఉంది. మరోవైపు అఖిలేష్ ప్రభుత్వం గూండాయిజానికి మారుపేరుగా నిలిచింది. అందువల్ల మాకెప్పుడూ ఎటువంటి సందేహాలూ కలగలేదు, సందేశం చాలా స్పష్టంగా ఉంది.

**ప్ర: బీహార్ ఎన్నికలలో కూడా ఇప్పుడు ఎస్పీ-కాంగ్రెస్ పొత్తుల మాదిరిగానే బిజెపికి వ్యతిరేకంగా మహా కూటమి ఏర్పాటైంది. అక్కడ కూడా మోదీ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. మరి యూపీ ఎన్నికల్లో బీహార్‌కు భిన్నమైన తీర్పు ఎలా సాధ్యమైంది?**

**జ:** ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రత్యేకమైనది. ఇక్కడ సమయం కూడా ముఖ్యమే. యూపీలో ప్రచారం చేసినప్పుడు మోదీ జీ గత రెండున్నర ఏళ్ళల్లో తానూ ఏమి చేసింది ప్రజలకు చూపించగలిగారు. హామీలను ఎలా నేరవేర్చిందీ ఆత్మ విశ్వాసంతో వివరించ గలిగారు. బీహార్ ఎన్నికలు జరిగినప్పుడు మేము వారికి ఉజ్వల్ యోజన, జనధన్ గురించి చెప్పలేక పోయాం. అంతేగాక స్వచ్ఛ భారత్ ఫలితాలను కూడా అప్పటికి వారు చూడ లేదు. కనుక మోదీజీకి అనుకూలంగా పని చేసింది ఏమిటంటే గత రెండున్నరేళ్ళలో మేము చేసిన పనులు.



**ప్ర: ఫలానా కులాలు లేదా మతాల వారు ఫలానా పార్టీకి ఓటు వేశారని రాజకీయ విశ్లేషకులు మాట్లాడుతుంటారు. కానీ ఎన్నికల ఫలితాల్లో అటువంటి ధోరణి ఏమీ కనిపించలేదు?**

**జ:** వీరికి ప్రజల ఆలోచనా ధోరణి వంటబట్టదు. వారు ఏ విషయాన్నయినా రంగు కళ్లద్దాలతో మాత్రమే చూడగలరు. భారత్ భిన్న కులాల దేశం అన్న మాట వాస్తవం. అలాగే దేశంలో భిన్నమతాల వారు ఉన్నమాటా వాస్తవమే. కానీ భారత సమాజం ఎల్లప్పుడూ కులం ఒత్తిళ్ళ ప్రకారమే నడుస్తుందన్న అభిప్రాయం నిజం కాదు. ఇదే సమాజం భిన్న సమయాల్లో భిన్నమైన తీర్పులు ఇచ్చింది. భిన్నమైన ఎజెండా, నాయకత్వం తమ ముందుకు వచ్చినప్పుడు ప్రజలు కులమతాలకు అతీతంగా వ్యవహరించారు. వారు కులాల కట్టుబాట్లు దాటి నిర్ణయాలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

**ప్ర: అంటే మోదీ అభివృద్ధి (వికాస్) గురించి మాట్లాడటం వల్ల కులమతాలకు అతీతంగా ప్రజలు ఒక్కటై ఆయనకు అనుకూలంగా ఓటు వేశారన్నది మీ అభిప్రాయమా?**

**జ:** ఎజెండా గురించి మాట్లాడేది ఎవరన్నదాన్ని బట్టి కూడా ప్రజల నిర్ణయం ఆధారపడి ఉంటుంది. మాట్లాడే వ్యక్తికి విశ్వసనీయత లేకపోతే ప్రజలు ఆటను చెప్పే ఎజెండాని నమ్మరు. అభివృద్ధి గురించి మాట్లాడిన నాయకుడు ప్రజలను ఉత్తే జితం చేయగల గాలి, ఆయనకు విశ్వసనీయత ఉండాలి. మోదీజీకి ఆ రెండు లక్షణాలూ ఉన్నాయి. అదే బిజెపికి కలిసివచ్చింది.

**ప్ర: తన ఆలోచనలను బాగా 'మార్కెట్' చేసుకోగలిగినందునే మోదీ గెలిచారని కాంగ్రెస్ అంటోంది?**

**జ:** సమస్యేమిటంటే వారి బలహీనతలను వారు అర్థం చేసు కోవడం లేదు. నేడు ప్రతిపక్షం పూర్తిగా దివాలా తీసింది. మేధోపరమైన దివాలాకోరుతనం అన్నిటికంటే ప్రమాద కరమైనది. ఎన్నికల ప్రచారం మొదలైనప్పుడు కాంగ్రెస్, గత 27ఏళ్లుగా రాష్ట్ర ప్రజలు దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారని, తనను గెలిపించి ప్రజలు రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకురావాలని ఓటర్లను కోరింది. ఆ తరువాత ఆ పార్టీ 26 ఏళ్ల పాటు రాష్ట్రాని ఏలిన పార్టీతో చేయి కలిపింది. కొంతమంది దాన్ని "చాలా తెలివైన" వ్యూహంగా అభివర్ణించారు. కాని ప్రజల దృష్టిలో అది తెలివైన నిర్ణయం కాదు. ఎన్నికల ప్రచారం దిశను మధ్యలో మార్చే పార్టీకి విశ్వసనీయత ఎక్కడి నుంచి వస్తుంది? ప్రజలు వారిని ఎలా నమ్ముతారు? పార్టీకి నాయకత్వం వహించే శక్తి గాని, దాన్ని పునరుద్దరించే సామర్థ్యం గాని రాహుల్ గాంధీకి లేవు. గత 15 ఏళ్లుగా యూపీలో ఆయన నాయకత్వం పనిచేయడం లేదు.

**ప్ర: బిజెపి 'కాంగ్రెస్ ముక్త భారత్' గురించి మాట్లాడుతోంది. మంచి ప్రతిపక్షం లేకపోతే మీలో అలసత్వం ప్రవేశించదా? ప్రజాస్వామ్యానికి అది మంచిదేనా?**

**జ:** దాన్ని యథాతథంగా తీసుకోవద్దు. దానికో సందర్భం ఉంది. మేము మాట్లాడేది అవినీతిమయమైన, వారసత్వ పాలనలో నడిచే కాంగ్రెస్ గురించి. ప్రతిపక్షమే ఉండకూడదని మేము అనడం లేదు. పైగా బిజెపికి ప్రతిపక్షంగా నిలవగలిగిన పార్టీలు చాలా ఉన్నాయి. బిజెపియే చిరకాలం పాలించాలని, మరో రాజకీయ పార్టీ ఉండకూడదని మేము అనడం లేదు. మనది ప్రజాస్వామ్యం.

**ప్ర: సమాజంలో అసహనాన్ని సృష్టించిందని బిజెపిపై మరో విమర్శ...**

**జ:** చూడండి, సహనంలేని వ్యక్తులు సహనంతో కూడిన సమాజాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. భారతీయ సమాజం వేల సంవత్సరాల్లో ఎన్నో ఒడిదుడుకులు చవిచూసింది. వాటన్నిటినీ తట్టుకుని నిలిచింది. గత ఆరువేల సంవత్సరాలలో సహనం కోల్పోని భారతీయ సమాజం ఇప్పుడు ఎందుకు కోల్పోతుంది?

**ప్ర: ప్రతిపక్షాలు బిజెపిని మతతత్వ పార్టీగా అభివర్ణిస్తున్నాయి**

**జ:** 'మతతత్వం' అనే ముద్ర క్రమేణా అర్థం కోల్పోతోంది. పార్టీ ప్రారంభ దశలో మమ్మల్ని "పట్టణ ప్రాంత" పార్టీ లేదా "దిల్లీ పార్టీ"గా పిలిచారు. ఆ తరువాత "బ్రాహ్మణ-బనియా (వ్యాపారుల)" పార్టీగా ప్రచారం చేశారు. తరువాత ఉత్తర భారత పార్టీగా, "దళితేతర" పార్టీగా ప్రచారం చేశారు. మేము మా ప్రయాణంలో ఈ అపోహలన్నిటినీ అధిగమించి ఎదిగాం. ఈ ముద్రలకు నేడు అర్థం లేదు. మేము భారతీయ సమాజంలోని భిన్నత్వానికి అద్దంపట్టే నిజమైన జాతీయ పార్టీగా ఆవిర్భవించాం.

**ప్ర: యూపీ ఎన్నికల్లో విజయం నేపథ్యంలో తన ఆర్థిక ప్రణాళికలను అమలు పరచే విషయంలో నరేంద్ర మోదీ మరింత ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని మీరు భావిస్తున్నారా?**

**జ:** ఆయన ఎప్పుడూ విశ్వాసంతోనే ముందుకు సాగుతున్నారు. ఆయనకు ఈ ఎన్నికల విజయాలూ కొత్తగా ధైర్యాన్ని ఇవ్వనవసరం లేదు. నిజమే, తన కార్యక్రమాలను అమలు చేసి, ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆయనకు ఇప్పుడు మరింత బలం చేకూరింది. ఈ విజయం ప్రభావం రాజ్యసభ మీద, పార్లమెంటు పనితీరు మీద ఉంటుంది. కచ్చితంగా ఆయన ఆమోదయోగ్యత పెరుగుతుంది.

-జనసందేశ్ ప్రతినిధి



వ్యర్థమైన మాటలు వేల కన్నా, సార్థకమైన మాట ఒక్కటి చాలు. - గౌతమ బుద్ధుడు

అసూయ అగ్నికణం వంటిది. అది అంటుకున్న వారిని దహించేస్తుంది. - గౌతమ బుద్ధుడు




# యూపీ ప్రజలు కుల, మత రాజకీయాలను తిప్పికొట్టారు

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు అత్యంత ప్రజాదరణ గల నాయకుడని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ పేర్కొన్నారు. ప్రజలు రాజకీయ పార్టీల పనితీరు, సమర్థత ఆధారంగా ఎన్నుకుంటున్నారే తప్ప కుల రాజకీయాలను చూసి కాదని ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నఖ్వీ స్పష్టం చేశారు. ఇంటర్వ్యూ వివరాలు:**

**ప్ర: ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో బిజెపి ఘన విజయానికి కారణం ఎవరని భావిస్తున్నారు?**

జ: కచ్చితంగా ఈ ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుంది. నిరుపేదల సంక్షేమాన్ని విప్లవంగా మార్చి వారి సాధికారతను సాకారం చేసింది ఆయనే. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి కార్యక్రమం, పథకం లక్ష్యం పేదల ఉద్ధరణే. అదేవిధంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వ్యూహం, దాన్ని అమలు చేసిన తీరూ పార్టీ విజయానికి దోహదం చేశాయి. ఇక పార్టీ బలాన్ని పెంచడానికి, గెలిపించడానికి పార్టీ లక్ష్యాలను, సందేశాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్ళడానికి రాత్రింబవళ్ళు శ్రమించిన లక్షలాది పార్టీ కార్యకర్తల పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.

**ప్ర: ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాల్లోనూ యూపీ విజయం అద్భుతం. దీనిపై మీరేమంటారు?**

జ: మోదీ, పార్టీ పట్ల విశ్వాసంతో యూపీ ప్రజలు 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు వేసి బిజెపిని గెలిపించారు. బిజెపి వారి నమ్మకాన్ని నిలుపుకొంది. ఇతర బిజెపి-పాలిత రాష్ట్రాల మాదిరిగానే తమ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ఈ సారి వారు మాకు ఓట్లు వేసి ఎన్నుకున్నారు. ఉత్తరాఖండ్‌లో కూడా కాంగ్రెస్ పాలనలో బాధలు పడినందువల్లే వారు బిజెపికి అనుకూలంగా ఓట్లు వేశారు.

**ప్ర: కాని యూపీలో కులం ప్రాతిపదికగా రాజకీయాలు నడుస్తాయన్న అభిప్రాయం ఉంది...?**

జ: ప్రజలు అభివృద్ధికి, సుపరిపాలనకు అనుకూలంగా ఓట్లు వేశారని యూపీ ఫలితాలు నిరూపిస్తున్నాయి. కాలం చెల్లిన కుల, మత రాజకీయాలను ప్రజలు విసిరికొట్టారని స్పష్టమైపోయింది. దేశ ప్రజల మూడ్ మారిపోయింది. మంచి రోడ్లు, 24 గంటల కరెంటు, ఉద్యోగాలు, మెరుగైన శాంతి భద్రతల పరిస్థితి ఎవరికి అక్కర్లేదు? గత 15 ఏళ్లలో యూపీలో పరిస్థితి ఘోరంగా దిగజారి పోయింది. ఈ సౌకర్యాలన్నీ బిజెపి ప్రభుత్వం మాత్రమే కల్పించగలదని నమ్మినందు వల్లే యూపీ ప్రజలు కులమతాలకు అతీతంగా బిజెపికి ఓట్లు వేశారు.

**ప్ర: ఎన్నికల్లో మీ ప్రధాన ప్రచారాంశం అభివృద్ధి, సుపరిపాలనే అయినా బిజెపి మతపరమైన పునరేకీకరణకు ప్రయత్నించిందని మీ రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా వారు బిజెపి మోదీ ఎన్నికల ప్రచారంలో చేసిన కొన్ని వ్యాఖ్యలను ఉంటిస్తున్నారు. యూపీలో బిజెపి ఒక్క ముస్లిం అభ్యర్థిని కూడా నిలపక పోవడంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.**

జ: సంతుష్టీకరణే ప్రాతిపదికగా పనిచేసే పార్టీలు కులాలు, మతాలకే తమ రాజకీయాలను పరిమితం చేసే పార్టీలు మాత్రమే ఇటువంటి ఆరోపణలు చేస్తాయి. అయితే బిజెపి అటువంటి రాజకీయాలు చేయదని ప్రజలు భావిస్తున్నారన్న విషయాన్ని ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తున్నాయి. మా ప్రత్యర్థులు ఏమైనా అనవచ్చు. కానీ "అందరితో, అందరి అభివృద్ధి" (సబ్ కా సాథ్, సబ్ కా వికాస్) అన్నది మా నినాదమని ప్రజలకు తెలుసు. మేము ఆ లక్ష్య సాధనకోసమే కృషి చేస్తున్నాం. నేను ఇంతకుముందే చెప్పినట్టు కుల, మత రాజకీయాల మీద మాకు నమ్మకం లేదు.

**ప్ర: నోట్ల రద్దుపై మీ ప్రత్యర్థులు మిమ్మల్ని విమర్శించారు. బీఎస్పీ నేత మాయావతి ఎన్నికల ప్రచారంలో "పేదల వ్యతిరేక చర్య"గా పేర్కొంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.**

జ: మోదీ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని విమర్శించడం మా ప్రత్యర్థులకు అలవాటే. కానీ మమ్మల్ని సమర్థించి ప్రజలు మా ప్రత్యర్థులకు గుణపాఠం నేర్పారు. అవినీతిని అరికట్టడానికి మేము ఈ చర్య తీసుకున్నామని ప్రజలు గ్రహించారు. కానీ దురదృష్టవశాత్తూ ఆ విషయం ఇప్పటి వరకు మా ప్రత్యర్థులకు అర్థం కావడం లేదు. ఎన్నికల ఫలితాలు బీఎస్పీ అధినేత్రికి గుణపాఠం నేర్పాయి. ఇవి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీకి కూడా ఒక సందేశమే. నోట్ల రద్దును విమర్శించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు.

**ప్ర: మణిపూర్‌లో కూడా బిజెపి పనితీరు బాగుంది...**

జ: మోదీ ప్రభుత్వం చేస్తున్న పనులు, అమిత్ షా పనితీరు కారణంగా మా పార్టీకి ఆదరణ, మద్దతు అంతకంతకూ పెరుగుతున్నాయి. మా ప్రత్యర్థులు ఏమి చెప్పినా, ఎన్ని ఆరోపణలు చేసినా బిజెపి అందరి పార్టీ. దేశంలోని అన్ని ప్రాంతాల్లో బలపడుతోంది. ప్రజలు మమ్మల్ని విశ్వసిస్తున్నారు. మోదీ పట్ల వారికి అచంచల విశ్వాసం ఉంది.

**-జనసందేశ్ ప్రతినిధి**



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. - స్వామి వివేకానంద

స్ఫూర్తి

# తేజస్సు గల వ్యక్తిత్వం

• బాలా సాహెబ్ దేవరస్

**1977 సెప్టెంబర్ 25న నాగ్‌పూర్‌లో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకల సందర్భంగా నాటి ఆరెస్సెస్ సర్‌సంఘ్ చాలక్ బాలా సాహెబ్ దేవరస్ ప్రసంగం ఆధారంగా**

గతంలోని అంశాలలో మంచి ఉంటే దానిని స్వీకరించాలని అలాగే వర్తమానంలో ఉన్న మేలైన అంశాలను కూడా ఇముడ్చుకోవలని దీన్‌దయాళ్ భావించే వారు. వీటి గురించి ఆయన ఆలోచించ చేవారు. ఈ ఆలోచన నుంచే రాజకీయ, ఆర్థిక, సామాజిక సిద్ధాంతాలను కలిపి ఏకాత్మ మానవతా వాదం అవతరించింది. ఇది ఆమోదయోగ్య మవుతుందని భావించి ప్రజల ముందుంచారు.

దీన్‌దయాళ్ జీ సమగ్ర ఆలోచనా విధానం ఇప్పుడు సాకారం అవుతోంది. ఉదాహరణకు మనం ప్రణాళికలు వేస్తున్నప్పుడు మొదట్లో చెట్లు నరికి వ్యవసాయం చేయాలని చెప్పాం. కాని ఇప్పుడు చెట్లు నరికితే వ్యవసాయ రంగం మీద ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్తున్నాం. ఇతర అంశాలలో కూడా మన దేశంలో ఆలోచన సంకుచితమైంది. మనిషి ఏం చేసినా ఒకే ఆకాంక్ష ఉంటుందంటారు. మరి కొందరు ఆ ఆకాంక్ష ఆర్థికమైదని అంటారు. కాని మనిషి ఇలా సంకుచితంగా మనలేడు. మనిషి గురించి సాకల్యంగా ఆలోచించాలి. లోకమాన్య తిలక్, స్వామీ వివేకానంద, మహాత్మా గాంధీ వంటి ఆలోచ నాపరులందరూ మనిషి స్వభావంలో సమగ్రతనే చూశారు. దీన్‌దయాళ్ జీ ఆలోచనా విధానం కూడా వ్యక్తి సర్వతోముఖ లక్షణం మీదే ఆధారపడి ఉంది.

### ఆలోచనలో స్పష్టత

సమాజంలో ఏ రకమైన అసమానత అయినా ఆమోదయోగ్యం కాదన్నది దీన్‌దయాళ్ అభిప్రా యం. ఆ అసమానతలను నిర్మూలించాలను కున్నారు. వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ సమాజంలో అంతరాలను సృష్టించేటట్టైతే వాటిని కూడా విడనాడాలని ఆయన అన్నారు. జనం డబ్బు గురించే ఎక్కువ ఆలోచిస్తున్నారని దీన్‌దయాళ్ భావించారు. డబ్బు లేకపోయినా మరీ ఎక్కువగా ఉన్నా సమస్యలు ఉత్పన్నమవుతాయనీ ఈ విషయంలో జాగరూకతతో ఉండాలని ఆయన అనేవారు.

యాంత్రిక యుగం కొనసాగక తప్పదన్నది ఆయన అభిప్రాయం. అయితే సమస్యలు సృష్టించేటంతటి యాంత్రీకరణ అనవసరమని చెప్పేవారు. మన ప్రణాళికలు రూపొందించేటప్పుడు రష్యా, అమెరికా విధానాలను



అనుసరించకూడదని చెప్పే వారు. ఆ దేశాలు భౌగోళికంగా చాలా పెద్దవి కనక, అక్కడ సేద్యం చేయని భూమి చాలా ఉందని మన దేశంలో జనాభా ఎక్కువ అయినందువల్ల భూమి తక్కువగా అందుబాటులో ఉంటుంది కనుక ఆ దేశాలను ఆదర్శంగా తీసుకోవడం వల్ల ప్రయోజనం లేదని అనేవారు.

మనకు మానవ వనరులు ఎక్కువ కనుక మన విధానాలు ఎక్కువ మంది కార్మికులు అవసర మయ్యేలా ఉండాలన్నది ఆయన అభిప్రాయం. భారీ యంత్రాలు ఏర్పాటు చేసి అంతా పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టకూడదన్నది ఆయన భావన. వికేంద్రీకరణ గురించి ఆయన గట్టిగా ప్రచారం చేసే వారు.

### ప్రజల కోసం ప్రజల మనిషి

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాన్ని జాగ్రత్తగా చదివితే అది ప్రాచీనమైనదే అని అర్థం అవుతుంది. అయితే మారుతున్న దశలో ఉన్నదేమిటో చెప్పడానికి ఆయన వెనుకాడే వారు కాదు. పరిణామ క్రమాన్ని, కొత్త భావాలను కలిపి ఆయన రాజకీయ, సామాజిక, ఆర్థిక సిద్ధాంతాన్ని ప్రజల ముందుంచారు.

ప్రస్తుతం మన ప్రణాళికావేత్తలు కుటీర పరిశ్రమకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కాని ఆ ఆలోచనలన్నీ దీన్‌దయాళ్ ప్రవచించిన సిద్ధాంతం లో భాగమే. ఆయన ఆలోచన ఎంత లోతైందో దీన్ని బట్టి అర్థమవుతుంది.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వ్యక్తిత్వం బహు ముఖ తేజస్సుతో కూడింది. దీన్‌దయాళ్‌కు నివాళులు అర్పిస్తూ నాథ్‌పాయ్ ఉటంకించిన భగవద్గీత శ్లోకం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది: ఆయన ప్రజలకు 'ఎన్నడూ దూరం కాలేదు, ప్రజలు ఎన్నడూ ఆయనకు దూరం కాలేదు.' ■



మార్చి 10న ప్రముఖ సంఘ సంస్కర్త, విద్యావేత్త సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు, దాసరి మల్లేశం, సదానంద్ ముదిరాజ్, కర్నాటి ధనుంజయ, అనంతుల రవీందర్, కనకేశ్, లక్ష్మీ సహా బిజెపి నాయకులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వర్తమానం

# 'శత్రు' ఆస్తులపై వారసులకు హక్కు లేదు



"ఈ బిల్లు ఆమోదంతో దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. పాకిస్థాన్ వెళ్లినవారికి భారత్‌లోని ఆస్తులు చెందకపోవడం సహజ న్యాయమే. సవరణల అమలులో ఎలాంటి మానవ హక్కుల ఉల్లంఘన చోటు చేసుకోదు."

–రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోం శాఖ మంత్రి

మోదీ ప్రభుత్వం మరో కీలక బిల్లును పాస్ చేసింది. మార్చి 14న శత్రు ఆస్తుల (సవరణ, క్రమబద్ధీకరణ) బిల్లు 2016ను లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లును అంతకుముందే లోక్‌సభ ఆమోదించినప్పటికీ.. సెలక్ట్ కమిటీ సిఫార్సుల మేరకు రాజ్యసభలో కొన్ని సవరణలు చేయడంతో మరోసారి లోక్‌సభ ముందుకు వచ్చింది. ఈ చట్టం ప్రకారం దేశంలో ఉన్న చైనా, పాకిస్థాన్‌లకు పారిపోయిన వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ఆ ఆస్తులపై వారి వారసులకు ఎలాంటి హక్కులుండవు.

1962 నాటి చైనా దాడి తర్వాత భారతదేశంలో ఉన్న చైనీయుల 149 ఆస్తులను గుర్తించి డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్, 1962 ప్రకారం వాటి బాధ్యతను కేంద్ర ప్రభుత్వం నియమించిన కస్టోడియన్ (సంరక్షకుడు)కు అప్పగించారు. తర్వాత 1965లో పాకిస్థాన్‌తో యుద్ధం వచ్చాక 1947 దేశవిభజన తర్వాత పాకిస్థాన్ వెళ్లినవారి ఆస్తులతో సహా భారత్‌లో పాకిస్థానీ జాతీయుల ఆస్తులను, వాటి సంబంధిత వ్యవహారాలను కూడా అదే కస్టోడియన్‌కు అప్పగించారు. 1968లో శత్రు ఆస్తుల యాక్ట్ చేసి కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ (సిఇపి) అనే వ్యవస్థ ఏర్పరచారు. శత్రువులకు అంటే దేశంతో శత్రుత్వం ఉన్న వారికి, పాకిస్థాన్, చైనా దేశాలకు తరలి వెళ్లిన వారికి చెందిన స్థిర, చరాస్తులను గుర్తించి, వారి తరఫున అజమాయిషీ చేసే హక్కు సిఇపికి కట్టబెట్టారు. సిఇపి ఈ ఆస్తులను అద్దెలకిచ్చి ఆ ఆదాయాన్ని వారసులకు ఇస్తూ, కొంత కమిషన్ తీసుకుంటుంది. దీని ప్రధాన కార్యాలయం ముంబైలో ఉండగా.. కోల్‌కతాలో మరో బ్రాంచ్ ఆఫీసు ఉంది. 1971లో భారత్-పాక్ యుద్ధంలో బంగ్లాదేశ్ ఏర్పడినపుడు, అక్కడకి కొందరు భారత పౌరులు తరలి వెళ్లినప్పుడు ఈ చట్టం ప్రయోగించారు.

1965 యుద్ధం తర్వాత 1966 జనవరిలో భారత్, పాకిస్థాన్ మధ్య తాష్కెంట్ ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం భారత్, పాకిస్థాన్ తమ తమ దేశాల్లో స్వాధీనం చేసుకున్న శత్రువుల ఆస్తులను ఎదుటి దేశానికి అప్పగించే విషయాన్ని చర్చించాల్సి ఉంటుంది. అయితే పాకిస్థాన్ ఆ క్లాజును పట్టించుకోలేదు. తన దేశంలో (తూర్పు పాకిస్థాన్‌గా ఉన్న బంగ్లాదేశ్ సహా) ఉన్న శత్రువుల ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిని తనకు నచ్చిన వచ్చిన విధంగా అమ్మేసింది. కానీ మన దగ్గర చేసిన చట్టం ప్రకారం శత్రువుల ఆస్తిగా గుర్తించిన దానిలో గరిష్టంగా మూడో వంతు భాగాన్ని అమ్మడానికి కాని, తాకట్టు పెట్టడానికి కాని, డెవలప్‌మెంట్‌కు ఇవ్వడానికి వారసుడికి హక్కు ఉంది. ఆస్తిపై వచ్చే ఆదాయంలో వారసుడికీ హక్కు ఉంది. అవి అన్యాక్రాంతం కాకుండా చూడవలసిన బాధ్యత కస్టోడియన్‌ది.

దేశం విడిచి వెళ్లిపోయినవారి రక్త సంబంధీకులు కొందరు ఈ దేశంలోనే ఉంటూ ఆ ఆస్తుల కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. దీంతో అలాంటి కేసులు 550 వరకు కోర్టుల్లో పెండింగులో వున్నాయి. శత్రువుల ఆస్తులు స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉందంటూనే ఏది శత్రువు ఆస్తి అనేది కోర్టులు నిర్ణయించలేవని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సున్నితమైన అంశాన్ని పార్లమెంటులో అన్ని పార్టీలు చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం సిఇపి వద్ద 16,547 స్థిర, చర ఆస్తులున్నాయి. స్థిరాస్తుల విలువ రూ. 1.04 లక్షల కోట్లు కాగా.. చరాస్తుల విలువ రూ.2634 కోట్ల వరకు ఉంది. ఈ నేపథ్యంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎనిమీ ప్రాపర్టీ (ఎమెండ్‌మెంట్ అండ్ వాలిడేషన్) బిల్ 2016తో దశాబ్దాల తరబడి నలుగుతోన్న సమస్య పరిష్కారమవుతుంది. పేదల కోసం వెచ్చించడానికి ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరుతుంది.

–జనసందేశ్ ప్రతినిధి




మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బిజేవైఎం ఆధ్వర్యంలో మార్చి 24న చేపడుతున్న 'ఛలో అసెంబ్లీ' పోస్టర్‌ను మార్చి 18న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, జి.ప్రేమేందర్ రెడ్డి, డా.మనోహర్ రెడ్డి, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు, బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, బిజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, దాసరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఎక్కువగా పనిచేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు. – జగన్నాథ పండితుడు

సైద్ధాంతిక విషయాలు

# జాతీయ లక్ష్య సాధనా మార్గం!

● శివరాం

అన్యక్షేత్రాలలోకి వెళ్ళి పనిచేసే కార్యకర్తల మనసుల్లో మరొక స్పష్టమైన, దృఢమైన అవగాహన ఉండవలసి ఉంది. మన సంఘటనా కార్యం కల్పవృక్షం వంటిదని మనం చెపుతున్నాం. ఈ సంఘటన ద్వారా మనకు ప్రాప్తించే శక్తి మన సిద్ధాంతాలది. మన జీవన మూల్యాలది. మన వ్యవహార సూత్రాలది. ఈ శక్తిని మనం సంఘటనా కార్యాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగించకుండా మన స్వప్రయోజనాలను నెరవేర్చుకోడానికి ఉపయోగించామంటే సంఘటన యొక్క స్వీయ శక్తే క్షీణించి పోతుంది. మన తప్పుడు చేష్టల దుష్ప్రభావం సంఘటనా కార్యపు శక్తి మీద కూడా పడుతుంది. అందుచేత సంఘటన అనే కల్పవృక్షం నుంచి లభించిన శక్తిని తిరిగి జాగ్రత్తగా సంఘటన కొరకే ఉపయోగించడం అవసరం. మన తపస్సు ఫలించి తీరుతుంది. కాని ఆ తపఃఫలాన్ని స్వార్థానికి ఉపయోగిస్తే దాని సామర్థ్యం క్షీణించి పోతుంది. అటువంటి వ్యక్తుల గురించి అలెగ్జాండర్ పోప్ "Born for the universe, narrowed his mind and gave to his party, what was ment for mankind!" జగత్తు కొరకు జన్మించి, తన మనసును సంకుచితం చేసుకొని, మానవ జాతికి ఉద్దేశించబడిన దానిని తన పక్షానికి ప్రదానం చేశాడు!" అన్నాడు.

శ్రీ భాను ప్రతాప్ శుక్లా చెప్పిన ఉదాహరణ చాలా ఉద్బోధకరమైనది. ఒక రాజు యుద్ధంలో పరాజితుడై ప్రాణాలు రక్షించుకుందుకు పారిపోవలసి వచ్చింది. ఎక్కడ దాక్కోవాలా అని ఆలోచిస్తూ పారిపోయి పారిపోయి అడవిలో ఒక ఆశ్రమం వద్దకు వచ్చాడు. ఆశ్రమాన్ని చూడగానే ఆనందం కలిగింది. ఆశ్రమంలోని పెద్ద ఋషికి సాష్టాంగపడి తన కథ అంతా వినిపించాడు. అది విన్న ఋషి–"ఇక్కడ నిశ్చింత తగా ఉండు ఇక్కడ నీపై ఎవరూ దాడి చేయలేరు" అన్నాడు.

ఆసరా లభించింది. కాని అతడి ముందు ఒక సమస్య తయారైంది. తినడానికి, తాగడానికి, ధరించడానికి ఏవిధమైన ఏర్పాట్లు జరుగుతాయా అన్నది ఆ సమస్య. ఆశ్రమంలో వారందరూ కౌపీనాలు ధరించి ఉన్నారు. నిత్య వ్రతక్లేశాల వల్ల దుర్బలులై శుష్కించి ఉన్నారు.వాళ్ళు తమకే ఏ అన్నపానాదుల



ఏర్పాట్లను కలిగి ఉన్నట్లు కనిపించ లేదు. ఇంక తనకు ఏమి ఏర్పాటు చేయగలరు? ఇటువంటి

> **కార్యకర్తలుగా మనం ఏ క్షేత్రంలో పని చేస్తున్నప్పటికీ ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకొని వెళ్ళాలన్న లక్ష్యాన్ని సాధించే మహత్కార్యంలో నిమగ్నులమై ఉన్నామనే విషయాన్ని మన దృష్టి పథం నుండి దూరం కానీయం. అదే మన జాతీయ లక్ష్య సాధనలో మనల్ని కృతకృత్యులను చేయగల మార్గం!**

ప్రశ్నలన్నీ అతడికి పుట్టుకొచ్చాయి. అప్పుడు పెద్ద ఋషి "ఆలోచించవలసింది ఏమీ లేదు. ఆశ్రమం ముంగిట్లో ఉన్న చెట్టు కల్పవృక్షం. దాని క్రింద కూర్చుని ఏ వస్తువును కోరుకున్నా, ఏ వస్తువును ఊహించుకున్నా తక్షణమే ఆ వస్తువును ఇది నీకు ప్రసాదిస్తుంది." అన్నాడు. రాజు ఈ ప్రయోగం చేయగా కోరినవి అన్నీ ఆయనకు లభించసాగాయి. ఈ కల్పవృక్షం కోరికలన్నింటినీ తీర్చగలిగి నట్లయితే, నా పోయిన రాజ్యాన్ని పొందే కోరికను కూడా ఇది నెరవేర్చగలదా?" అన్న ఆలోచన వచ్చింది. అతడు కల్పవృక్షం క్రింద కూర్చుని తన కోరికను ప్రకటించాడు. ఆ మరునాడే అతని రాజధానికి చెందిన కొందరు వ్యక్తులు అతనిని వెతుక్కుంటూ ఆశ్రమానికి వచ్చి క్రొత్త రాజుపై ప్రజలు తిరుగుబాటు చేసి చంపేశారని చెప్పారు. "మాతో వచ్చి మీ రాజ్యాన్ని తిరిగి తీసుకోండి" అంటే రాజు చాలా సంతోషించాడు.

అయితే అదే సమయంలో ఆ రాజుకు మరో సందేహం కలిగింది. ఈ కల్పవృక్షం కోరికలు అన్నింటినీ తీర్చగలదైనప్పుడు ఆశ్రమంలో వారందరూ ఉపవాసాలు చేస్తూ గోచీలు ధరించి ఎందుకుంటున్నారు? ఈ వృక్షం నుండి అన్ని వస్తువులనూ పొందడం మానేసి వ్రతాల కష్టాలతో జీవితాలను ఎందుకు గడుపుతున్నారు? ఆశ్రమ ప్రముఖుడైన ఋషిని రాజు ఈ ప్రశ్న అడుగగా అతడు నవ్వి "నీవు చెప్పేది సరైనదే. కాని మరో విషయం ఉంది. కల్పవృక్షం సన్నిధిలో ఉండి కూడా మేము మా కొరకు ఏదీ ఇమ్మని దానిని అడుగం. ఈ పరిస్థితి నిలచి ఉన్నంత కాలం మాత్రమే కల్పవృక్షం లోకుల కోరికలను తీర్చే శక్తి కలిగి ఉంటుంది. మేము కనుక మా కోరికలను కల్ప వృక్షం ద్వారా తీర్చుకోవడం మొదలు పెడితే క్రమంగా దాని శక్తి క్షీణించి, చివరకు అది ప్రభావ హీనమై పోతుంది." అన్నాడు.

కల్పవృక్షపు సన్నిధిలో ఉండి కూడా, దాని నుంచి తాము అనుభవించడానికి అవసరమైన అన్ని సదుపాయాలను పొందే అవకాశం ఉండి కూడా కౌపీన ధారులై తమ సాధనలో నిమగ్నులై ఉండడం పిచ్చితనం అనిపిస్తుంది కదూ! మనది కూడా ఒక పిచ్చివాళ్ళ సంఘటన. 1947కి ముందు మన దేశంలో మాతృభూమి కొరకు సర్వస్వార్పణ చేసిన పిచ్చివాళ్ళు కొందరుండే వారు. మనం మొదటి నుండీ పిచ్చివాళ్ళమే. ఈనాడు దేశం అంతటా పిచ్చి వాళ్ళను సృష్టించే ఒక పెద్ద కార్ఖానా ఉందని, పిచ్చితనానికి సంబంధించి ఆ కార్ఖానాలో తయారైనంత మంచి సరుకు మరే కార్ఖానాలోనూ తయారు కావడం లేదనీ అనిపిస్తోంది. ఆ సరుకు ఆత్మసమర్పణ చేసుకున్న మన కార్యకర్త.

అందుచేత కార్యకర్తలుగా మనం ఏ క్షేత్రంలో పని చేస్తున్నప్పటికీ ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకొని వెళ్ళాలన్న లక్ష్యాన్ని సాధించే మహత్కార్యంలో నిమగ్నులమై ఉన్నామనే విషయాన్ని మన దృష్టి పథం నుండి దూరం కానీయం. అదే మన జాతీయ లక్ష్య సాధనలో మనల్ని కృతకృత్యులను చేయగల మార్గం!

**ఆధారం కార్యకర్త, దత్తోపంత్‌ఠేంగ్డే**

మనమాట

# భారీ బడ్జెట్ కాదు... బడాయి బడ్జెట్



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.. భారీ బడ్జెట్ కాదు... బడాయి బడ్జెట్ అని బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మార్చి 15న శాసనసభలో కిషన్ రెడ్డి సుదీర్ఘంగా ప్రసంగించారు. బడ్జెట్ లోపాలను ఎత్తి చూపారు. ఈటల రాజేందర్ అంకెల గారడీని, అవాస్తవాలను లెక్కలతో సహా బయటపెట్టారు.

కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ... గత ఏడాది రూ. 1.30 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. దానిని రూ. 1.12 లక్షల కోట్లకు సవరించారని.. ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి అది రూ.లక్ష కోట్లకు దిగజారుతుందని అన్నారు. అప్పుల కోసం ప్రభుత్వం లెక్కలు పెంచి చూపిస్తుందే కానీ అవేవీ వాస్తవాలు కాదని వివరించారు. "అంకెలను కోటలు దాటిస్తు న్నారు. పథకాలు మాత్రం గడపదాటడం లేదు. ఇలాంటి బడ్జెట్‌కు విలువ ఏముంటుంది" అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

### మద్యం ఆదాయవనరు కాదు

ప్రజలను మద్యానికి బానిసలుగా చేసేలా బడ్జెట్ ఉందని కిషన్‌రెడ్డి విమర్శించారు. బార్లు, మద్యం దుకాణాల నుంచి ఫీజుల ద్వారా రూ. 9 వేల కోట్లు, మద్యం అమ్మకాలపై పన్నుల రూపంలో మరో రూ. 10 వేల కోట్లు వస్తాయని ప్రభుత్వం చెబుతోందని.. ఇది ప్రజలను మద్యానికి బానిసలుగా మార్చే, యువశక్తిని నిర్వీర్యం చేసే ప్రయత్నమేనని మండిపడ్డారు. సమాజంలో దుష్ప్రభావం చూపిస్తున్న మద్యాన్ని నిషేధించకపోయినా.. కనీసం నియంత్రించే ప్రయత్నం చేయకపోవడాన్ని తప్పుపట్టారు.

### బాకీల తెలంగాణ

రాష్ట్ర అప్పుల అంశాన్ని కిషన్‌రెడ్డి ప్రస్తావిస్తూ.. రెండున్నరేళ్లలోనే రూ. 78 వేల కోట్ల అప్పులు చేశారని.. ఫలితంగా ప్రతి వ్యక్తి తలపై సగటున రూ. 42.857 అప్పు భారం పడబోతుందని తెలిపారు. 2014-15లో రాష్ట్ర అప్పు రూ. 61 వేల కోట్లుంటే, 2015-16 నాటికి రూ. 93 వేల కోట్లకు, 2016-17 నాటికి రూ. 1.14 లక్షల కోట్లకు, 2017-18కి 1.40 లక్షల కోట్లకు చేరుతోందని చెప్పారు. కేవలం వడ్డీల రూపంలోనే ఏటా రూ. 11 వేల కోట్లు కట్టే దుస్థితి వచ్చిందని... ఇది బంగారు తెలంగాణా? లేక బాకీల తెలంగాణా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బడ్జెట్‌లో సుమారు రూ. 9వేల అప్పును ప్రభుత్వం దాచిపెట్టిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఉదయ్ పథకంలో చేరితే డిస్కంల అప్పు రాష్ట్ర ఖజానాకు బదిలీ అవుతుందనీ, వాటిని బడ్జెట్‌లో ప్రస్తావించలేదని ఎత్తిచూపారు. వివిధ కార్పొరేషన్ల పేరిట సైతం రూ. 31,453 కోట్లు అప్పులు చేయడం శోచనీయమని వ్యాఖ్యానించారు.

ఎన్నికల వేళ డబుల్ బెడ్ రూం ఇస్తామన్న టీఆర్ఎస్ ప్రభుత్వం... మూడేళ్ల కాలంలో ఎంతమందికి ఇచ్చారని నిలదీశారు. ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనడం నమ్మశక్యంగా లేదన్నారు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం కూడా డబ్బులిస్తుందని, ఆ విషయాన్నీ పేర్కొనాలని కోరారు.

గడిచిన ఏడాది వ్యవసాయరంగానికి రూ. 6,759 కోట్లు కేటాయిస్తే ఈ దఫా రూ. 5,453 కోట్లు కేటాయించి కోత విధించారని, ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేకమా.. అనుకూలమా.. అని ప్రశ్నించారు. ఓ పక్క బడ్జెట్ పెంచుతున్నట్టు చెప్తూ వ్యవసాయానికి ఎందుకు కోత పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను పంపిణీ చేస్తున్నప్పటికీ వారి నుంచి సర్‌ఛార్జీలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్తు సర్‌ఛార్జీ పేరుతో రైతులపై భారం మోపుతున్నారని, బిల్లులు చెల్లించలేదని కనెక్షన్లు రద్దు చేస్తున్నారని మండిపడ్డారు. "రైతులపై రూ. 20 వేల నుంచి రూ. 50 వేల వరకు భారం మోపుతున్నారు. ఇది వాస్తవం కాదా? నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నాను. నాది తప్పైతే రాజీనామా చేస్తాను. మీరు వేసే ఏ శిక్షకైనా సిద్ధమే" అని ఛాలెంజ్ చేశారు. ఇవాళ రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరిందంటే అందుకు మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణమని చెప్పారు.

### హోంగార్డు జీతాలపై అబద్ధాలు

హోంగార్డుల జీతాలను రెండు సార్లలో రూ. 6 వేల నుంచి రూ. 12 వేలకు పెంచామని బడ్జెట్‌లో పేర్కొనడంపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అప్పటికే రూ. 9 వేలుగా ఉన్న జీతాలను రూ. 12 వేలకు పెంచారని.. కానీ 6 వేల నుంచి 12 వేలకు పెంచినట్లు అవాస్తవాలు పేర్కొన్నారని చెప్పారు. ఈ విషయం తప్పయితే తాను వెంటనే రాజీనామా చేస్తానని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని సవాల్ విసిరారు.

వివిధ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను ఎందుకు క్రమబద్ధీకరించడం



అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. - బైరన్

**రూ.కోట్లలో**

| | |
|---|---|
| **బడ్జెట్ మొత్తం** | **:రూ.1,49,646.00** |
| **నిర్వహణ పద్దు** | **:రూ.61,607.20** |
| **ప్రగతి పద్దు** | **:రూ.88,038.80** |

లేదని ప్రశ్నించారు. "సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులే లేరంటున్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్ కాలంలో 25 వేల మందిని క్రమబద్ధీకరించారు. ఆధారాలు ఉన్నాయి. గంట వ్యవధిస్తే ఆ జీవోలతో రుజువు చేస్తా" అని ఛాలెంజ్ చేశారు. ఉద్యోగులకు ఫిట్‌మెంట్ బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### గులాబీ నేతలకే ట్రాక్టర్లు

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ట్రాక్టర్లను కేవలం గులాబీ చొక్కాల (టీఆర్‌ఎస్ నేతల) వారికే కట్టబెట్టారని ఆరోపించారు. కేవలం పార్టీలు మారినందుకు ఓ మండలంలో కొందరికి ఈ తాయిలం ఇచ్చారంటూ కిషన్‌రెడ్డి పేర్లను కూడా వెల్లడించారు. ఈ అంశంపైనా తాను చర్చకు సిద్ధమని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

### కేంద్ర సాయంతోనే గొర్రెల పెంపకం

గొర్రెల పెంపకానికి కేంద్ర సహకార అభివృద్ధి సంస్థ ద్వారా నిధులిస్తున్నా... ఈ ప్రభుత్వం కనీసం ప్రధాని మోదీ పేరు కూడా ఎత్తలేదని పేర్కొన్నారు. కానీ గొర్రెలతో, గొంగళ్లు కప్పుకుని ఫోటోలకు మాత్రం ఫోజులిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాని మోదీకి గొర్రె, గొంగడి తీసుకెళ్లాలని సూచించారు.

**శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపుల వివరాలు** (రూ.కోట్లలో)

| శాఖ | నిర్వహణ పద్దు (ప్రణాళికేతర) | ప్రగతి పద్దు (ప్రణాళిక) | మొత్తం |
|---|---|---|---|
| వ్యవసాయ, సహకార | 607.58 | 4825.80 | 5433.38 |
| మార్కెటింగ్, సహకార | 46.71 | 462.88 | 509.59 |
| పశుసంవర్ధక, మత్స్య | 333.19 | 261.55 | 594.74 |
| బీసీ సంక్షేమం | 305.76 | 4764.60 | 5070.36 |
| మహిళా, శిశు సంక్షేమం | 881.77 | 849.72 | 1731.50 |
| విద్యుత్తు | 619.57 | 3583.64 | 4203.21 |
| పర్యావరణ, అటవీ | 318.59 | 13.02 | 331.61 |
| ఆర్థిక | 28717.89 | 47.62 | 28765.51 |
| ఆహార, పౌరసరఫరాలు | 27.21 | 1732.69 | 1759.90 |
| సాధారణ పరిపాలన | 276.76 | 382.69 | 659.45 |
| వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమం | 3310.09 | 2666.08 | 5976.17 |
| ఉన్నతవిద్య | 1865.98 | 624.44 | 2490.42 |
| హోం | 3852.22 | 975.96 | 4828.18 |
| గృహనిర్మాణం | 377.96 | 1952.14 | 2330.10 |
| పరిశ్రమలు, వాణిజ్యం | 130.45 | 854.70 | 985.15 |
| ఐటీ, కమ్యూనికేషన్ | 2.01 | 250.88 | 252.89 |
| మౌలికవసతులు, పెట్టుబడులు | 2.22 | 15.25 | 17.47 |
| నీటిపారుదల | 1324.27 | 23675.73 | 25000 |
| కార్మిక, ఉపాధి కల్పన | 310.22 | 315.36 | 625.58 |
| న్యాయ | 740.35 | 57.99 | 798.34 |
| శాసనసభ సచివాలయం | 101.17 | 0 | 101.17 |
| మైనారిటీల సంక్షేమం | 23.35 | 1226.32 | 1249.67 |
| పురపాలక, పట్టణాభివృద్ధి | 2729.78 | 2869.22 | 5599 |
| పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి | 1891.09 | 12832.32 | 14723.41 |
| ప్రణాళిక | 65.72 | 1471.96 | 1537.68 |
| ప్రభుత్వరంగ సంస్థల విభాగం | 1.40 | 0 | 1.40 |
| రెవెన్యూ | 1925.60 | 205.75 | 2131.35 |
| ఎస్సీల అభివృద్ధి | 476.43 | 9901.86 | 10378.29 |
| మాధ్యమిక విద్య | 8157.04 | 2058.27 | 10215.31 |
| రహదారులు, భవనాలు | 1712.04 | 3321.59 | 5033.63 |
| గిరిజన సంక్షేమం | 393.27 | 5719.33 | 6112.60 |
| యువజన, పర్యాటక | 78.61 | 119.43 | 198.04 |
| మొత్తం | 61607.20 | 88038.80 | 149646.00 |

### టెండర్లలో అవకతవకలు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం టెండర్లలో అనేక అవకతవకలు జరిగాయని.. అర్హతలేని కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏ కాంట్రాక్టర్‌కు ఎంత బిల్లు చెల్లించారని తెలుసుకునేందుకు గతంలో బిల్ మానిటరింగ్ సిస్టమ్ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేశారని తెలిపారు. దొంగ డాక్యుమెంట్లు సృష్టించి రూ.30 వేల కోట్ల పనులు కట్టబెట్టారంటూ అందుకు సంబంధించిన పత్రాల కాపీలను డిప్యూటీ స్పీకర్‌కు అందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే టెండర్ డాక్యుమెంట్లను స్పీకర్ ముందు పెట్టాలని కోరారు.

రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 3600 లఘు, చిన్న పరిశ్రమలు మూతపడ్డాయని, పెట్టుబడులు తగ్గిపోయాని దీనికి కారణమేంటని ప్రశ్నించారు. గత ఏడాది ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు రూ.100 కోట్ల నిధులను మంజూరు చేశామని ప్రకటించినప్పటికీ వాటిలో పరిస్థితులు మెరుగు పడలేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల కోసం రూ.200 కోట్ల కేటాయించారని, వీటితో రంగులు వేయడానికి, సిరీస్ బల్బులు పెట్టడానికి వినియోగిస్తే లాభం ఏమిటని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. హాస్టళ్ళలో డ్రైనేజీ వ్యవస్థ చెడిపోవడంతో విద్యార్థులు కాలకృత్యాల కోసం చెంబులు పట్టుకుని చెట్ల మధ్యలోకి వెళ్లాల్సి న దుస్థితి నెలకొందన్నారు. యూనివర్సిటీలో 56 డిపార్ట్ మెంట్లలో 42 డిపార్ట్‌మెంట్‌లలో ప్రొఫెసర్లు లేరని చెప్పారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను సైతం విడుదల చేయాలని కోరారు. బడ్జెట్ వాస్తవాలను మధ్యపెట్టి ఊహాలోకంలో విహరింపచేసేలా ఉందని అన్నారు. మాటలు కోటలు దాటుతున్న చేతలు గడప దాటడం లేదన్న చందం ఉందంటూ ప్రసంగాన్ని ముగించారు. బడ్జెట్‌పై చర్చను బిజెపి సభ్యుడు ప్రారంభించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

**–జనసందేశ్ ప్రతినిధి**



మార్చి 19న బిజెపి తెలంగాణ ఓబీసీ మోర్చా కార్యవర్గం కొలువు దీరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాటం నర్సింహా యాదవ్ సమక్షంలో ఓబీసీ మోర్చా నేతలు బాధ్యతలు స్వీకరించారు. మోర్చా ఉపాధ్యక్షుడు సదానంద్ ముదిరాజ్, కాలేరు రామోజీ, ప్రధాన కార్యదర్శులుగా రాములు, అనంతుల రవీందర్, బాధ్యతలు చేపట్టారు.

రాష్ట్రపర్వం



# అప్పుల తెలంగాణగా మారుస్తున్న కేసీఆర్

• ప్రవీణ్

తెలంగాణ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ శాసనసభలో ప్రవేశపెట్టిన రూ.1.49 లక్షల కోట్ల బడ్జెట్‌తో మరోసారి తన అంకెల గారడీ ప్రదర్శించుకున్నారు. గత బడ్జెట్‌లలోనూ భారీ కేటాయింపులు జరపడం, ఆచరణలో మూడొంతులు మించి నిధులను ఖర్చు పెట్టక పోవడం సాధారణ తంతుగా మారింది. గతేడాది బడ్జెట్‌కు ప్రస్తుత బడ్జెట్‌కు అంకెలు, పదాలు మినహా పెద్దగా మౌలికమైన మార్పులు కనిపించడం లేదు. ముఖ్యంగా కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ దేశంలో గుజరాత్ తరువాత సంపన్న రాష్ట్రం అని, మిగులు నిధులు ఉన్న రాష్ట్రం అని ముఖ్యమంత్రి చెప్పుకొంటూ వచ్చారు. అయితే సుమారు మూడేళ్ళ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తంగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. పైగా రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని విపరీతంగా పెంచేశారు. అప్పులు ఎక్కడ ఎలా దొరకుతాయో అని వెదకటం ప్రారంభించారు.

ప్రస్తుతం తెలంగాణలోని ప్రజలపై తలసరి రుణభారం రూ.40,149గా బడ్జెట్ ప్రసంగంలో ఈటల రాజేందర్ తేల్చారు. మొత్తం రాష్ట్రం అప్పు రూ.1,40,523 కోట్ల రూపాయలని చెప్పిన ఆయన, 2017-18లో రూ.26,400 కోట్లను రుణంగా తీసుకోనున్నామని తెలిపారు. మొత్తం రాష్ట్ర జీడీపీలో 18.51 శాతానికి అప్పులు పెరిగాయని ఆయనే సెలవిచ్చారు. అప్పులు పెరుగుతూ ఉండగా, ఆదాయ వనరులు తగ్గిపోతున్నాయి. గత సంవత్సరం వాణిజ్య పన్నుల ద్వారా రూ.42,074 కోట్లు లభించగా, ఈ సంవత్సరం రూ.37,439 కోట్లు మాత్రమే వచ్చాయి. ఎక్సైజ్ ఆదాయం పెరిగిందని, 2015-16లో రూ.5,083 కోట్ల ఆదాయం రాగా, ఈ సంవత్సరం రూ.8,999 కోట్లు వస్తుందని అంచనా వేశారు. రిజిస్ట్రేషన్ల ఆదాయ లక్ష్యాన్ని తగ్గించుకున్నామని ఆయన వెల్లడించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పుడు ప్రభుత్వ రుణభారం రూ.83,846 కోట్ల మేరకు ఉండగా, వచ్చే సంవత్సరం చివరకు రూ.1.4 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా వేశారు. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం ఆర్థిక సంస్థల ద్వారా రూ.1.15 లక్షల కోట్ల మేరకు నిధులను సమీకరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

అప్పుల వరదలో పేర్కొన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పథకాలుగా చెప్పుకొంటున్న రెండు పడకల గృహాలు, సాగు నీటి పథకాలు తదితర ఏ కార్యక్రమం అయినా అప్పు లభిస్తేనో, కేంద్రం నుండి నిధులు లభిస్తేనో గాని అమలు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.

ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌లో అధ్వాన్నంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వాస్తవ రూపాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. 2016-17 ఆర్థిక సంవత్సరం చివరకు ఆర్థిక లోటు రూ.15,854 కోట్లు ఉండగలదని అంచనా వేస్తున్నారు. అయితే రూ.4,571 కోట్ల మిగులు నిధులతో బడ్జెట్‌ను ప్రతిపాదించడం ప్రజలను వంచనకు గురి చేయటమే కాగలదు.

**ప్రస్తుతం తెలంగాణలోని ప్రజలపై తలసరి రుణభారం రూ.40,149గా బడ్జెట్ ప్రసంగంలో ఈటల రాజేందర్ తేల్చారు. మొత్తం రాష్ట్రం అప్పు రూ.1,40,523 కోట్ల రూపాయలని చెప్పిన ఆయన, 2017-18లో రూ.26,400 కోట్లను రుణంగా తీసుకోనున్నామని తెలిపారు. మొత్తం రాష్ట్ర జీడీపీలో 18.51 శాతానికి అప్పులు పెరిగాయని ఆయనే సెలవిచ్చారు.**

తెలంగాణకు విపరీతంగా పెట్టుబడులు వచ్చాయని, పారిశ్రామిక విధానంతో దేశంలోనే ప్రథమ స్థానంలోకి చేరుకున్నదని ఇప్పటివరకు ప్రభుత్వం ప్రచారం చేస్తూ వచ్చింది. అయితే వాస్తవానికి 2015లో పెట్టుబడుల్లో దేశంలో గుజరాత్, 2016లో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నాయి. ఈ రెండుసార్లూ తెలంగాణ మాత్రం ఆరో స్థానంలో ఉండటం గమనార్హం.

ప్రభుత్వం చెబుతున్నట్లు నిజంగా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగితే ఎన్నికల సమయంలో రైతులకు హామీ ఇచ్చిన మేరకు రుణమాఫీ కోసం అవసరమైన నిధులను ఎందుకు కేటాయించలేదో ఆర్థిక మంత్రి వివరణ ఇవ్వవలసి ఉంది. ఫీజు రియింబర్సుమెంటుకు రూ.4,300 కోట్లు అవసరమైతే రూ.1,900 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇక ప్రభుత్వం ప్రకటిస్తూ వస్తున్న రెండు పడకల ఇళ్ళు, దళితులకు మూడెకరాల భూమి వంటి పథకాలకూ ఒక్క రూపాయి కూడా కేటాయింపులు జరపలేదు.

ఈ బడ్జెట్ లో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అయితే కేటాయించిన నిధులు అన్ని అరకొర మాత్రమే. బిసి సబ్ ప్లాన్ ద్వారా ఆయా వర్గాల ఉన్నతికి కృషి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే తేకపోవడం గమనార్హం. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామంటున్న ప్రభుత్వం, ఏయే కులాలు ఎంబీసీ పరిధిలోకి వస్తాయో చెప్పడం లేదు.

బడ్జెట్‌లలో చూపుతున్న కేటాయింపులను సైతం ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు. సాగునీటి ప్రాజెక్టులకు 2016-17లో రూ.25 వేల కోట్లు కేటాయించి, రూ.11,500 కోట్లే ఖర్చుచేశారు. మళ్లీ 2017-18లో రూ.25 వేల కోట్లు కేటాయించారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రూ.1.50 లక్షల కోట్లు కావాలి. ఇప్పటికి రూ.25-30 వేల కోట్లే వ్యయం చేశారు. వచ్చే రెండేళ్లలో ఎన్ని కోట్లు కేటాయించి ఎప్పటిలోగా ప్రాజెక్టులను పూర్తి చేస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడమే లేదు.

ఇక, ఎస్సీ ఉపప్రణాళిక కింద 2016-17లో రూ.10,483 కోట్లు కేటాయించి, కేవలం రూ.4,250 కోట్లు ఖర్చుచేశారు. ఎస్టీ ఉపప్రణాళిక కింద రూ.6,171 కోట్లు కేటాయించి, అందులో 40 శాతం కూడా ఖర్చు చేయలేదు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తామని చెప్పిన ప్రభుత్వం నామమాత్రంగా రూ.4,120 కోట్లు కేటాయించి చేతులు దులుపుకొంది. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ

# నిరసనలపై కేసీఆర్‌లో అసహనం

• కృష్ణ చైతన్య

ప్రభుత్వ విధానాలలో తప్పులు ఎత్తి చూపడం, విమర్శలు గుప్పించడం, నిరసనలు వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో ప్రధానమైన భాగం. ఒక విధంగా అటువంటి విమర్శలు తమ పొరపాట్లను సరిదిద్దుకొని, సమర్థవంతమైన పరిపాలన అందించడం కోసం అధికార పక్షానికి అవకాశాలు కూడా కల్పిస్తాయి. అయితే రాష్ట్రంలో ప్రతిపక్షాల ఉనికినే సహించలేక పోతున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు తన పాలన పట్ల, విధానాల పట్ల ఎటువంటి విమర్శలు, నిరసనలనూ సహించలేక పోతున్నారు. ఈ ధోరణి ముఖ్యమంత్రిలో నెలకొన్న అభద్రతా భావాన్ని వెల్లడిస్తుంది.

16 సంవత్సరాలుగా నిరసన, అసమ్మతి తెలిపే ప్రజాస్వామ్య హక్కును ఉపయోగించుకోవడం కోసం హైదరాబాద్‌లో ప్రముఖ వేదికగా ఉండి, అనేక ఉద్యమాలకు ఊపిరి పోస్తూ వస్తున్న ధర్నాచౌక్‌ను మూసివేయాలని ఏకపక్షంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అధికార పక్షపు వైఖరిని వెల్లడిస్తుంది. ప్రత్యేక పరిస్థితులలో కొన్ని నిరసనలను అడ్డుకోవడం సర్వసాధారణమే. అయితే అసలు నగరం మధ్యలో ఎటువంటి నిరసనలు ఉండకూడదని అనడం విస్మయం కలిగిస్తుంది. గతంలో సచివాలయం ముందు, అసెంబ్లీ గేట్ వద్ద నిరసన ప్రదర్శనలు, ధర్నాలు జరిపేవారు. అకస్మాత్తుగా నిరసనకారులు సచివాలయంలోకి, అసెంబ్లీలోకి చొచ్చుకు వస్తూ ఉండడంతో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అటువంటి నిరసనల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ తరహాలో హైదరాబాద్‌లో ధర్నాచౌక్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుండి అన్ని పార్టీల ఉద్యమాలకు ధర్నాచౌక్ వేదిక అవుతుంది.

తెలంగాణ ఉద్యమం సందర్భంగా చంద్రశేఖరరావు కూడా ఇక్కడ పలు ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ వేదిక నుంచే ఆమరణ నిరాహారదీక్షను ప్రకటించారు. అటువంటి ప్రదేశాన్ని మూసివేసి, ఎవరైనా నిరసనలు తెలపాలంటే నగర శివారులలో మాత్రమే చేయాలని పేర్కొనడం ప్రభుత్వంలో నెలకొన్న నిరంకుశ ధోరణికి అద్దం పడుతుంది.

అందుకు ప్రభుత్వం చెబుతున్న కారణం ట్రాఫిక్ సమస్య..! అదే నిజమైతే అసెంబ్లీని, సచివాలయాన్ని నగర శివారులకు మార్చవచ్చు కదా. ముఖ్యమంత్రి అధికార నివాసాన్ని నగరం మధ్యలో, భద్రత పేరుతో ట్రాఫిక్ ఆంక్షలతో ఏర్పాటు చేయవలసిన అవసరం ఏముంది..? ట్రాఫిక్‌తో సంబంధం లేకుండా ఒక మారుమూల ప్రాంతంలో నిర్మించవచ్చు గదా..?

ఎవరు నిరసించినా, విమర్శించినా సహించలేని మానసిక స్థితి ఈ ప్రభుత్వంలో కనిపిస్తోంది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా నినాదాలు ఇచ్చారంటూ ఇద్దరు టీడీపీ సభ్యులను మొత్తం బడ్జెట్ సమావేశాల నుండి బహిష్కరించడం కూడా ప్రభుత్వంలో నెలకొన్న అసహనానికి నిదర్శనం.

ఈ మధ్యనే కేసీఆర్ సొంతంగా చేసుకొన్న సర్వే ప్రకారం ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే మొత్తం 119 సీట్లలో 101 నుండి 106 వరకు టీఆర్ఎస్ గెలుస్తుందని ఆయన స్వయంగా తన పార్టీ శాసనసభ్యులకు తెలిపారు. అంటే మిత్రపక్షం మజ్లిస్ మరో ఐదారు సీట్లు గెలుచుకొంటే, ఇతర ప్రతిపక్షాలకు రెండు, మూడు సీట్లు మినహా గెలుపొందే అవకాశం లేదన్నది వారి మాటల్లోని అర్థం. అసెంబ్లీలో అధికార పక్షానికి పూర్తి మద్దతు ఉన్నా, ప్రభుత్వ సుస్థిరతను దెబ్బతీసే బలం ప్రతిపక్షాలకు లేకపోయినా విపక్ష సభ్యులను పెద్ద ఎత్తున ఫిరాయింపులకు ప్రోత్సహించడమే కాకుండా, వారిలో ఒకరికి మంత్రి పదవిని కూడా కట్టబెట్టారు. దాంతో అసెంబ్లీలో ప్రతిపక్షం పాత్ర నామమాత్రంగా మారింది.

పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా లోక్‌సభలో అధికార పక్షానికి పూర్తి ఆధిక్యత ఉన్నా ప్రతిపక్షాలు నిరసనలు తెలుపుతూ ఉండడంతో అసలు సమావేశాలే జరగలేదు. కానీ ప్రతిపక్ష సభ్యులను సభ నుండి బహిష్కరించి సమావేశాలను జరుపుకొనే ప్రయత్నం నరేంద్ర మోదీ ప్రభుత్వం చేయక పోవడం గమనార్హం.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష సభ్యులకు నిరసనలు, అభిప్రాయలు తెలిపే హక్కు ఉంటుంది. అటువంటి హక్కులను పాశవికంగా అణచివేసే ప్రయత్నం చేయడం చాలా ప్రమాదకరం. ప్రతిపక్షాలు, వారి వాదనల పట్ల అసహనం చూపడం ప్రజాస్వామ్యానికే విఘాతం. ■




ఇందిరాపార్క్ నుంచి ధర్నాచౌక్ తరలింపును నిరిసిస్తూ బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మార్చి 16న ఇందిరా పార్క్ నుండి అసెంబ్లీ వరకు పాదయాత్ర నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే ధర్నాచౌక్ తరలింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



# గనుల కోసం జనం గొంతు కోస్తారా..!?




ఉపరితల గనుల పేరిట భూపాలపల్లిని బొందలగడ్డగా మార్చడానికి ప్రయత్ని స్తున్నారని టీఆర్ఎస్ ప్రభుత్వంపై బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ మండిపడ్డారు. సింగరేణి బొగ్గు తవ్వకాల పేరిట పచ్చటి పైర్లకు చిచ్చుపెడుతున్నారని విమర్శిం చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి కేటీకే-2 ఇంక్లయిన్‌ను ఉపరితల గని-2గా మార్చడాన్ని ఉపసంహరిం చుకోవాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో మార్చి 9న భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మణ్ హాజరయ్యారు. అంబేద్కర్ కూడలి నుంచి నేరుగా సింగరేణి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ఉపరితల గని-2ను రద్దుచేయాలని కోరుతూ అంతకు ముందు వారం రోజులుగా బిజెపి నాయకులు సేకరించిన సంతకాల పత్రాలను సింగరేణి జీఎం కార్యాలయంలో అందించారు.

అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ... భూపాలపల్లిలో 18 నివాస ప్రాంతాల ప్రజలు సుమారు 25 వేల మందిని రోడ్డును పడేసే ఉపరితల గని-2ను ఎవరి ప్రయోజనాల కోసం చేపడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది భూపాలపల్లి ప్రజలను వంచించడమే అని దుయ్యబట్టారు. ఓపెన్ కాస్ట్ విధానంతో పచ్చగా కళకళలాడే గ్రామాలు బొందల గడ్డగా మారుతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, దుమ్మూ ధూళితో జనాలు రోగాల బారిన పడుతున్నారని, పర్యావరణం ధ్వంసమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని ధ్వంసం చేసే హక్కు టీఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు.

సింగరేణి కోసం 25 ఏళ్ల క్రితం భూములిచ్చినవారికి ఇంతవరకు పరిహారం



చెల్లించలేదని, ఉద్యోగాలు ఇవ్వలేదని, వారి జీవితాలు నాశనమయ్యాయని వాపోయారు. వారి కుటుంబీకులకైనా ఉద్యోగాలిచ్చి ఆదు కోవాలని డిమాండ్ చేశారు. గతంలో 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినప్పుడు 1.6 లక్షల మంది కార్మికులు ఉండేవారని, ఇప్పుడు 66 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నప్పుడు 58 వేల కార్మికులే ఉన్నారని, ఇదేం లెక్క అని ప్రభుత్వాన్ని ఎండగట్టారు. కార్మికుల పొట్టగొట్టి, కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ సారి బడ్జెట్ సమావేశాల్లో శాసనసభ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రజల పక్షాన రాజీలేని పోరాటానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రాంత గొంతుకగా శాసనసభలో మాట్లాడుతామని, ఉపరితల గని-2 రద్దు చేసేవరకు విశ్రమించమని లక్ష్మణ్ హామీ ఇచ్చారు.

### నెరవేరని కేసీఆర్ హామీలు

కేసీఆర్ మూడేళ్ల పాలన పట్ల రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని, ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ సాధించుకున్నామో దానికి భిన్నంగా పాలన సాగుతుందన్నారు. కొత్త ఉద్యోగాలు లేవని.. ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ అని చెప్పి మాట తప్పారని, ఆ కుటుంబాలకు తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. ఏం ఆశించి తెలంగాణ సాధించు కున్నామో ఆ ఆశలన్నీ అడియాసలైపోయినట్లుగా ప్రజలు భావిస్తున్నారని అన్నారు. నిధులు, నీళ్లు, ఉనియామకాలన్న కేసీఆర్ తీరా అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ కుటుంబాలు బాగుపడతాయని భావిస్తూ ప్రజలంతా ఉద్యమంలో మమేకమై.. ఊపిరిపోశారని, కానీ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా అభివృద్ధి మాత్రం కానరావడం లేదన్నారు. లక్షలాది మందికి ఉద్యోగాలొస్తాయని చెప్పారని, కానీ అవి కేసీఆర్ ఇంట్లో తప్ప నిరుద్యోగులకు మాత్రం దక్కలేదని విమర్శించారు. రెండు పడక గదుల ఇళ్లను ఇప్పటి వరకు ఎన్ని నిర్మించారో సరైన లెక్క కూడా తేలడం లేదని, పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి ఇంటికి రూ. 1.5 లక్షల చొప్పున 90 వేల ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తే.. వాటిని కూడా ఈ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని దుయ్యబట్టారు. కేసీఆర్ అనాలోచిత చర్యల వల్ల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు. ర్యాలీలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు జంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కీర్తిరెడ్డి, భూపాలపల్లి, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల అధ్యక్షులు వెన్నంపెల్లి పాపయ్య, రావు పద్మ, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-జనసందేశ్ ప్రతినిధి



కులం ఏదైనా మంచి పనులు చేసిన వారే ప్రసిద్ధులు, కీర్తిమంతులవుతారు. - ఠాగూర్

మనమాట



# స్లమ్స్.. నరకానికి నకళ్లు

మురికివాడలు రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుదామన్న రాష్ట్ర ప్రభుత్వం హామీలు నీటిమీది రాతలుగా మారాయి. స్వరాష్ట్రంలోనైనా బతుకులు బాగు పడుతాయని ఆశించిన బస్తీ ప్రజల ఆశలు అడియాసలయ్యాయి. రోజురోజుకు పరిస్థితి దిగజారిపోతున్నాయి. హైదరాబాద్‌లో స్లమ్ అంటే ప్రత్యక్ష నరకానికి నకలుగా మారి పోయాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని బిజెపి తెలంగాణ 'స్లమ్ యాత్ర'కు శ్రీకారం చుట్టింది. ఇందుకు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు నడుం బిగించారు. హైదరాబబాద్‌లోని పెద్ద స్లమ్‌లలో ఒకటైన మేడ్చల్ జిల్లా ఎల్లమ్మబండ (కూకట్‌పల్లి)ను ఎంచుకున్నారు. దాదాపు లక్ష వరకు జనాభా నివసిస్తునన ఈ బస్తీల్లో మార్చి 7 నుంచి మార్చి 8 వరకు 'స్లమ్ యాత్ర' చేపట్టి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసు కున్నారు. అక్కడే నిద్రించి వాస్తవ పరిస్థితిని పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్నారు.

పి.మురళీధర్ రావు చేపట్టిన ఈ యాత్రకు బస్తీ వాసుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఎంతో ఆశతో, ఉత్సుకతతో ఈ యాత్రకు నీరాజనం పలికారు. వారితో స్వయంగా మాట్లాడిన మురళీధర్ రావు వారు ఎలాంటి కష్టాలను అనుభవిస్తున్నారో తెలుసుకున్నారు.

"ఇక్కడివారి జీవితం దుర్భరంగా ఉంది. మెరుగైన నీటివసతి లేదు.. కొన్ని కుటుంబాలకు 10 రోజులకు ఒకసారి గానీ నీళ్లు రావంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు.. సరైన రోడ్లు లేనేలేవు... ప్రైమరీ హెల్త్ సెంటర్ కానీ, స్కూల్ కానీ అసలే లేవు... డ్రైనేజీ వసతులు లేవు... పారిశుద్ధ్యం అంతంతమాత్రమే.. ఫలితంగా అక్కడ దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.. దోమల బెడద తీవ్రంగా ఉంది." అని అక్కడివారి కష్టాలను చూసి చలించిపోయారు. "స్కిల్ డెవలప్ మెంట్‌కు స్కోప్ లేకపోవడంతో అక్కడ నివసిస్తున్నవారు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారు," అంటూ బస్తీల్లోని నిరుద్యోగ సమస్యకు కారణాన్ని విశ్లేషించారు. కొంతమంది వృద్ధాప్య పెన్షన్లు అందడంలేదని ఆయనకు ఫిర్యాదు చేశారు. అక్కడ తిష్ట వేసిన ఎన్నో సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. ఈ యాత్ర ఇంతటితో ఆగదని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మరో మూడు జిల్లాల్లోనూ ఈ యాత్ర కొనసాగుతుందని మురళీధర్ రావు స్పష్టం చేశారు.

"తెలంగాణ ప్రభుత్వం చెప్తోన్న అభివృద్ధి ఒక బూటకం... కేవలం ప్రచారం మాత్రమే... న్యూస్ పేపర్లలో ఫోటోల కోసమే వారి తాపత్రయం... కానీ క్షేత్ర స్థాయిలో పూర్తి విరుద్ధమైన పరిస్థితులు ఉన్నాయి. పేదలను, వెనకబడిన వారిని ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వ ఘోరంగా విఫలమైంది. క్షేత్ర స్థాయిలో టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి," తెలంగాణ ప్రభుత్వంపై మండిపడ్డారు.



"తెలంగాణ ప్రభుత్వం చెప్తోన్న అభివృద్ధి ఒక బూటకం... కేవలం ప్రచారం మాత్రమే... న్యూస్ పేపర్లలో ఫోటోల కోసమే వారి తాపత్రయం... కానీ క్షేత్ర స్థాయిలో పూర్తి విరుద్ధమైన పరిస్థితులు ఉన్నాయి. పేదలను, వెనకబడిన వారిని ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వ ఘోరంగా విఫలమైంది. క్షేత్ర స్థాయిలో టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి,"

జీహెచ్ఎమ్సీ పరిధిలోని స్లమ్స్‌లో మెరుగైన పరిస్థితులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు కట్టించాలని, లేకుంటే వారి తరఫున బిజెపి పోరాడుతుందని హెచ్చరించారు.

ఈ యాత్రలో మురళీధర్ రావుతో పాటు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు డా॥ మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, రాష్ట్ర కార్యదర్శి షేరి నర్సింగ్ రావు, అధికార ప్రతినిధి నరేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆకుల విజయ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి



విశ్లేషణ



# తప్పుదోవ పడుతున్న ముస్లిం యువత

• బల్బీర్ కె.పుంజ్

భోపాల్–ఉజ్జయిని ప్యాసింజర్ రైలు పేలుడు ఘటనలో నిందితుడు సఫీయుల్లా తండ్రి సర్తాజ్ ఖాన్ తన కుమారుడి మృతదేహాన్ని స్వీకరించకపోవడం ప్రశంసనీయం. సఫియుల్లా దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సర్తాజ్ ఖాన్ తన కుమారుడి మృత దేహాన్ని స్వీకరించేందుకు నిరాకరించారు.

ఇస్లాం శాంతిని ప్రభోధించే మతం అన్నది మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో చూపిస్తే ఇస్లామిక్ స్టేట్, అల్ ఖైదా, సిమి వంటి ఉగ్రసంస్థలకు ఆకర్షితులయ్యే యువతీ యువకులను నిరోధించడానికి వీలవుతుంది. ఇస్లాం పేర ప్రపంచవ్యాప్తంగా ఉన్మాద చర్యలు పేట్రేగిపోతున్న నేపథ్యంలో ముస్లిం సమాజంలో వీస్తున్న వ్యతిరేక పవనాలను నివారించాల్సిన అవసరం ఉంది.

కేరళలో ముస్లిం యువకులు ఇతర మతాలకు చెందిన అమ్మాయిలను ఆకర్షించి, వారిని ఇస్లాం మతంలోకి మార్చి, కొద్ది నెలల తర్వాత ఇద్దరూ కలిసి కొలంబో, కాబూల్, కాట్మండు ద్వారా సిరియా వెళ్తున్నారు. ఆ తర్వాత తల్లుదండ్రులకు కూడా వారు అందుబాటులో ఉండడం లేదు. ఒక అమ్మాయి తండ్రి తన కూతురు ఆచూకీ కనిపెట్టడానికి కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ సహాయం కూడా అర్థించారు. దీనికి విస్తృత ప్రచారం వచ్చినందువల్ల తమ కూతుళ్ల ఆచూకీ తెలియని తల్లిదండ్రులూ ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలను బట్టి హైదరాబాద్ నుంచి కశ్మీర్, కాబూల్, దుబాయ్ ద్వారా మోసుల్‌కు, ఐఎస్ ఉగ్రవాదుల దగ్గరకు వెళ్తున్నారు.

ఐఎస్‌ను లొంగదీసినప్పటికీ ఇస్లాం తీవ్రవాదుల ప్రభావం తగ్గకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. సోషల్ మీడియా ప్రచారం వల్ల ఇస్లామిక్ తీవ్రవాదం అన్న భావన అంతం కాదని ఈ నిపుణుల విశ్లేషణ. అతివాద భావాలున్న ఇస్లాం మత ప్రచారకులను పశ్చిమ దేశాలకు, భారత్ సహా ఇస్లామేతర దేశాలకు పంపుతున్నారు. ఆ ప్రచారకులు మానవాళి మొత్తం ఇస్లామీకరణ కావాలని ప్రచారం చేస్తారు. అది మత అవసరం అనుకుంటారు. జిహాద్ వారికి ఒక ఆదేశమే తప్ప ఎంచుకోవడం కాదు.

కొంతమంది ముస్లిం మహిళలు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం సుప్రీం కోర్టు విచారణలో ఉంది. ఈ మహిళలు ముమ్మార్లు తలాక్ ముస్లిం మహిళల రాజ్యాంగ హక్కులను హరించడమే అని భావిస్తున్నారు. సుప్రీం కోర్టు ఈ అంశాన్ని పరిశీలిస్తోంది. ఎన్నికల సందర్భంగా తప్పనిసరిగా ఓటర్ల గుర్తింపును తనిఖీ చేయాల్సి ఉంటుంది. కాని దీన్ని మత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనం టున్నారు.

యూరప్‌లోని ముస్లిం యువత తమ భవిష్యత్తును, ఉద్యోగాలను, చదువును మానుకొని ఇస్లాం ఉగ్రవాదంలో చేరుతున్నారు.

> **మదర్సాలు వేరుపడినట్టు ఉండే పరిస్థితి పోవాలి. మదర్సాలలో ముస్లిం బాలబాలికలు వారి మతం వారిని మాత్రమే కలుసుకుంటారు. మిగతా పాఠశాలల్లో వివిధ మతాల వారు, కులాల వారు కలిసి మెలిసి ఉంటారు. ఒకే బెంచి మీద కూర్చుంటారు. సెక్యులర్ పాఠాలు చదువుకుం టారు. పాఠ్య పుస్తకాలలో విద్వేషం రేకెత్తించే అంశాలు లేకుండా జాగ్రత్త పడతారు. దీంతో వారికి దేశంపై విశాల దృక్పథం అలవడుతుంది. కాని ముస్లింలు మాత్రమే ఉండే మదర్సాలలో ఆ అవకాశం ఉండదు.**

మతం మారినవారు కూడా ఇదే పని చేస్తున్నారు. దీనివల్ల ఇస్లాంలో పెడదారి పట్టించే వ్యవస్థ ఎంత లోతుగా పాతుకుపోయిందో అర్థం అయింది. ఇస్లామిక్ ఉగ్రవాదులతో చేరుతున్న వారిలో అల్జీరియా, లిబియా వంటి ఉత్తర ఆఫ్రికాకు చెందిన దేశాల వారే ఎక్కువ. మతం పేర హత్యాకాండకు పాల్పడే వారిని అంతర్గతంగా నిలువరించే స్థితిలో ముస్లిం సమాజం లేదు. ముస్లిం యువకులు పెడదోవ పట్టడం సమాజంపై తిరుగుబాటు చేయడమా? అది ముస్లింల తిరుగుబాటా? ముస్లిమేతరులు వారి మీద వివక్ష చూపినందుకు, పేదరికంలో ఉన్నందుకు వారు అలా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ లాంటి వారు వాదిస్తున్నారు.

భద్రతా దళాలు ఈ వాదనను కొట్టిపారేస్తున్నాయి. యువకులు, ఇస్లాంలోకి మారినవారు తీవ్రవాద ఇస్లామిక్ ధోరణికి లోనవుతున్నారని నిపుణులు అంటున్నారు. మార్చి 7న ఉత్తర ప్రదేశ్‌లోని తీవ్రవాద వ్యతిరేక దళం కాన్పూర్‌లోని అన్వర్ గంజ్ ప్రాంతం నుంచి మహమ్మద్ గౌస్ ఖాన్‌ను అరెస్టు చేశారు. అతనికి అంతకు ముందు భోపాల్–ఉజ్జయిని రైలు పేలుడుతో సంబంధం ఉందంటున్నారు. గౌస్ ఖాన్ తీవ్రవాదాన్ని ప్రేరేపించేవాడని చెప్తున్నారు. ఆయన 1993లో భారత వైమానిక దళం నుంచి స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారని పోలీసులు చెప్పారు.

మనదేశంలో ఉన్న పరిస్థితులను బట్టి ఈ పెడ ధోరణిని నివారించగలమా? ముస్లిం సమాజమే కొన్ని మౌలికమైన చర్యలు తీసుకుంటే అది సాధ్యం కావొచ్చు. అన్నింటికన్నా ముఖ్యంగా మదర్సాలు వేరుపడినట్టు ఉండే పరిస్థితి పోవాలి. మదర్సాలలో ముస్లిం బాలబాలికలు వారి మతం వారిని మాత్రమే కలుసుకుంటారు. మిగతా పాఠశాలల్లో వివిధ మతాల వారు, కులాల వారు కలిసి మెలిసి ఉంటారు. ఒకే బెంచి మీద కూర్చుంటారు. సెక్యులర్ పాఠాలు చదువుకుం టారు. పాఠ్య పుస్తకాలలో విద్వేషం రేకెత్తించే అంశాలు లేకుండా జాగ్రత్త పడతారు. దీంతో వారికి దేశంపై విశాల దృక్పథం అలవడుతుంది. కాని ముస్లింలు మాత్రమే ఉండే మదర్సాలలో ఆ అవకాశం ఉండదు. ఈ పాఠశాలల్లో మతపరమైన అంశాలతో పాటు గణితం, విజ్ఞాన శాస్త్రం మాత్రమే నేర్పాలని యూపీఏ ప్రభుత్వం నిబంధన విధించింది. సమస్య విజ్ఞాన శాస్త్రం, చరిత్ర బోధించడానికి సంబంధించింది కాదు. వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులు కలిసిమెలిసి తిరగడానికి అవకాశం ఉండడం ముఖ్యం. దాని వల్ల విశాల దృక్పథం అలవడుతుంది. ఉదార వైఖరి పెంపొందుతుంది. సెక్యులర్, ఉదారవాద దేశానికి ఈ లక్షణాలు చాలా అవసరం. కానీ కొందరు కరడుగట్టిన ముస్లింల వల్ల ఈ పరిస్థితులు ఏర్పడడం లేదు. ముస్లింలు ఇతర మతస్థులతో సంబంధాలు కొనసాగించకపోతే ఐఎస్, అల్‌ఖైదా వంటివి ఏర్పడే అవకాశం ఉంటుంది. ■



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు ఫూలే

# యువమోర్చా కలెక్టరేట్ ముట్టడి



మార్చి 16న భద్రాద్రి కొత్తగూడెంలో



మార్చి 15న మహబూబాబాద్‌లో




మార్చి 16న సంగారెడ్డిలో



మార్చి 17న వరంగల్ అర్బన్‌లో



మార్చి 15న నల్గొండలో

రాజ్యాంగ విరుద్ధంగా మతపరమైన రిజర్వేషన్లను తీసుకురావాలన్న టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా యువమోర్చా ఉద్యమం రోజురోజుకు ఉధృతం అవుతుంది. తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ ముట్టడి జోరుగా సాగింది. యువమోర్చా కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై పోరాడారు.



మార్చి 18న నిర్మల్‌లో




మార్చి 15న మంచిర్యాలలో



మార్చి 19న సిద్దిపేటలో




మార్చి 17న పెద్దపల్లిలో

మనమాట



# జైట్లీ బడ్జెట్ ప్రశంసనీయం


పి. మురళీధర్ రావు
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి




పేదరికం లేని భారత్ లక్ష్యంగా ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2017–18 వార్షిక బడ్జెట్‌లో అభివృద్ధి ఫలాలను సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా పంపిణీ చేసేందుకు విశేష ప్రయత్నం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి. అంతర్జాతీయంగా పెట్టుబడులపైనున్న ప్రతికూల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థ, కేంద్ర బడ్జెట్‌పైనా ఉంటుందని చెప్పవచ్చు. అంతర్జాతీయ పరిణామాలను పరిగణలోకి తీసుకుంటే కేంద్ర ఆర్థిక మంత్రి ప్రశంసపూర్వకంగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు.

ద్రవ్యలోటును జిడిపిలో 3.2 శాతానికి కుదించడం ఈ బడ్జెట్‌లో అత్యంత ప్రధాన అంశం. "తగ్గుతున్న ప్రైవేట్ రంగం పెట్టుబడులు, తగ్గుముఖం పట్టిన వృద్ధి రేటు" కారణంగా ఆర్థిక మంత్రి ద్రవ్య లోటును 3 శాతంగా కాకుండా 3.2 శాతం లక్ష్యంగా చూపారు. తెలివిగా ద్రవ్య వినియోగంలో ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ తీసుకున్న అసాధారణ నిర్ణయాన్ని రాజకీయ ప్రత్యర్థులు కూడా ప్రశంసిస్తున్నారు. తద్వారా దేశీయ, అంతర్జాతీయ వర్గాలకు ప్రభుత్వం సరైన సంకేతాలు పంపగలిగింది. దాంతో విదేశీ పెట్టుబడిదారులలో విశ్వాసం నింపగలిగారు.

పెద్దనోట్ల రద్దు, వస్తు సేవల పన్ను (జిఎస్టి) ప్రభావాన్ని సైతం ఈ బడ్జెట్ పరిగణలోకి తీసుకుంది. నల్లధనంపై యుద్ధంలో అసంఘటిత రంగాన్ని సంఘటిత రంగంలోకి తీసుకురావడం ద్వారా నల్లధనం పెంపొందించే వనరులను కట్టడి చేయడం అత్యవసరం. ఈ దిశలో బడ్జెట్ తగు చర్యలను ప్రారంభించింది.

వ్యవసాయ వృద్ధి ప్రాధాన్యత కోల్పోకుండా 4.1 శాతం స్థాయిలో ఉండేవిధంగా చేశారు. రైతులకు సులభంగా రుణాలు అందుబాటులోకి వచ్చే ప్రయత్నం చేశారు. 2017–18లో వ్యవసాయరంగానికి కేటాయింపులను 24 శాతం పెంచి, సహకార బ్యాంక్‌లను ప్రధాన బ్యాంకింగ్ రంగం పరిధిలోకి తీసుకురావడానికి రూ. 1,900 కోట్ల ప్రత్యేక సహాయం ప్రకటించారు. నాబార్డ్ పరిధిలో రూ. 5,000 కోట్లతో సూక్ష్మ సాగునీటి నిధి, రూ. 8,000 కోట్లతో పాడి పరిశ్రమ అభివృద్ధి నిధిని ఏర్పాటు చేశారు. చిన్న, సన్నకారు రైతులకు సులభంగా రుణాలు అందుబాటులోకి రావడానికి ఈ చర్య సహకరిస్తుంది.

ప్రభుత్వం ప్రతిష్ఠాకరమైన పంటల బీమా పథకం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ. 5,500 కోట్ల నుండి రూ. 9,000 కోట్లకు పెంచారు. దేశంలోని మొత్తం పంటల భూములలో 40 శాతం భూములను బీమా పథకం కిందకు తీసుకువచ్చే చర్యలను కూడా ప్రభుత్వం ప్రకటించింది. త్వరగా పాడయ్యే కూరగాయలు, పండ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీల జాబితా నుండి తొలగించాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. వాటిని రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకోనివ్వడం ద్వారా మెరుగైన ధరలు పొందేటట్లు చేయాలని సూచించింది.

ఈ బడ్జెట్‌లో మరో ప్రధాన అంశం ఉద్యోగ కల్పన. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గతంలో ఎన్నడూ కేటాయించనంత ఎక్కువగా రూ. 48,000 కోట్లు కేటాయించారు. కోటి మంది గ్రామీణ కుటుంబాలను పేదరికం నుండి బయట పడేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. దేశంలోని భిన్న ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు స్కిల్ ఇండియా మిషన్‌ను విస్తరించే ప్రతిపాదన మరో ప్రధానమైన అంశం. విదేశాల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు విదేశీ భాషలను నేర్పే సదుపాయం గల మరో వంద ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రాలను 600 జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. మహిళలకు ఆర్థికంగా సాధికారికత కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాలలో మహిళా శక్తి కేంద్రాలను నైపుణ్య అభివృద్ధికి తోడ్పడేందుకు రూ. 500 కోట్ల నిధిని ప్రకటించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 3,96,135 కోట్లు కేటాయించడం ద్వారా గతంలో ఎన్నడూ లేనంత ప్రాధాన్యత కల్పించారు. రైల్వేలకు 8.26 శాతం కేటాయింపులు పెంచి రూ. 1.31 ట్రిలియన్ కోట్లను కేటాయించారు. లక్ష కోట్ల రూపాయల తో రైల్వే భద్రతానిధిని ప్రకటించారు. భారతీయ రైల్వేల అనుబంధ సంస్థలైన ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్, ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లకు పోటీ మార్కెట్‌లో వృద్ధి చెందే అవకాశం పొందేందుకు స్టాక్ ఎక్స్ఛేంజీకి వెళ్ళడానికి, అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లలో పెట్టుబడులకు అందుబాటులో ఉండడానికి అనుమతి ప్రకటించారు.

జాతీయ రహదారులకు కేటాయింపులను రూ. 57,676 కోట్ల నుండి రూ. 67,000 కోట్లకు పెంచారు. తీరప్రాంత రహదారులను నిర్మించడం ద్వారా కనెక్టివిటీ మెరుగు పరచడం కోసం 2,000 కి.మీ తీరప్రాంత రహదారుల నిర్మాణం కోసం రూ. 19,000 కోట్లను ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనకు కేటాయించారు. అందుబాటులో గృహనిర్మాణాన్ని తీసుకురావడం కోసం దానికి మౌలిక సదుపాయ ప్రాజెక్ట్ హోదా కల్పించారు. దాని ద్వారా ఎక్కువ పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ఫైనాన్సియల్ మార్కెట్ నుండి బిల్డర్‌లకు పెట్టుబడులు పొందే సౌలభ్యం కలుగుతుంది. వడ్డీ భారం కూడా తగ్గడంతో గృహనిర్మాణ రంగం పుంజుకుంటుంది.

నల్లధనాన్ని అరికట్టడంతో పాటు రాజకీయ పార్టీలను దానికి జవాబుదారీగా ఉంచే ప్రయత్నం చేయడం విశేషం. రాజకీయ పార్టీలకు ఇచ్చే నగదు విరాళాలకు రూ. 2,000 పరిమితి విధించాలని ప్రతిపాదించడం ద్వారా అనధికార సంపదకు ప్రధాన వనరును సమర్థవంతంగా కట్టడి చేసే ప్రయత్నం ప్రభుత్వం చేసింది. ఎలెక్టోరల్ బాండ్‌లను ప్రవేశ పెట్టడం అసాధారణ చర్య.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు, ఉద్యోగులకు కల్పించిన పన్ను రాయితీల కారణంగా ఆర్థిక వ్యవస్థలో మరింత నగదు లభించే అవకాశం కల్పించడం ద్వారా వృద్ధికి దారితీస్తుంది. ఎక్కువ మందిని పన్ను పరిధిలోకి తీసుకురావడం ద్వారా ఆర్థిక వ్యవస్థ మరింత సంఘటితమవుతుంది. వృద్ధి లక్ష్యాలకు, సమ్మిళిత అభివృద్ధిలకు ఈ బడ్జెట్ సంతులనం కలిగించింది. ■



ఎంత చదివామన్నది కాదు, ఆ చదువు ఎంత సంస్కారం నేర్పిందనేదే ముఖ్యం. – వివేకానంద



బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, ముస్లిం రాష్ట్రీయ మంచ్ తెలంగాణ కన్వీనర్ మహమ్మద్ తాజుద్దీన్ మార్చి 14న మృతి చెందారు. మార్చి 15న తాజుద్దీన్ సంతాపసభ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా షియా పర్సనల్ లా బోర్డ్ కన్వీనర్ మౌలానా యాసుబ్ అబ్బాస్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా, మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు హనీఫ్ అలీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మార్చి 17న పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో బిజెపి మాజీ జాతీయాధ్యక్షుడు బంగారు లక్ష్మణ్ 78వ జయంతి కార్యక్రమం జరిగింది. ఇందులో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి నేత ఎన్.రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను సన్మానించారు.



మార్చి 19న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు నేతృత్వంలో కామారెడ్డి జిల్లాకు చెందిన డా॥ రామిరెడ్డి సహా వంద మంది యువకులు బిజెపి పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.



మార్చి 10న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి, రాజీవ్ గృహకల్పలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ రంగాలలో సేవలనందిస్తున్న మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ ఎస్.మల్లారెడ్డి, మాధవి, విజయలక్ష్మి, జాజుల గౌరీ, నందనం దివాకర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సులోచన, ఇందిరా గౌడ్, యమున పాఠక్, శిల్ప రెడ్డి, కందాడి సత్తి రెడ్డి, సి.ఆర్.నటరాజ్ గౌడ్, బలరామ రాజు, విజిత్ తదితరులు పాల్గొన్నారు.



మార్చి 6న నల్గొండ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్‌ను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో బిజెపి బృందం సందర్శించింది. తక్షణమే కందులను కొనుగోలు చేయాలని, మధ్య దళారుల బెడద నుంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకుడు ఓరుగంటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక సాంబయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు యానాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మార్చి 7న నల్గొండ జిల్లా నిడమనూరు వ్యవసాయ మార్కెట్‌ను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో బిజెపి బృందం సందర్శించింది. ఈ బృందంలో బిజెపి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనారాయణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతెపాక సాంబయ్య, మిట్టపల్లి శ్రీను, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మార్చి 17న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పి.వి.శ్యాంసుందర్ రావుతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.




సంగెం నుండి బొల్లేపల్లి వరకు రోడ్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 18న బిజెపి పాదయాత్ర చేపట్టింది. కార్యక్రమంలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పి.వి.శ్యాంసుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.




# అందరికీ ఆరోగ్య సేవలు

వ్యాధులను నిరోధించడం, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం, నాణ్య మైన వైద్య సేవలను అందరికీ అందుబాటులో ఉంచడమనే ఉన్నత ఆశయాలతో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య విధానం-2017ను ఆవిష్కరించింది. ఈ నూతన విధానం వివరాలను మార్చి 16న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డా లోక్‌సభలో వెల్లడించారు. ఈ విధానాన్ని కేంద్రమంత్రివర్గం ఆమోదించింది.



"ఇది దేశ వైద్య రంగంలో మైలు రాయి. గత 15 ఏళ్లలో చోటు చేసుకున్న సాంఘిక-ఆర్థిక పరిస్థితులు, సాంకేతిక ప్రగతి, సాంక్రమిక వ్యాధుల తీవ్రత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని దీన్ని రూపొందించాం. అణగారినవర్గాలకు ఆరోగ్య సేవలు అందుతాయన్న భరోసా కల్పించడమే ధ్యేయం. వైద్య సెస్సు విధించాలని ముసాయిదాలో ప్రతిపాదించినా దాన్ని అమలు చేయబోవడం లేదు. 2002 విధానంలో వ్యాధుల నివారణకు ప్రాధాన్యం ఇవ్వగా ఇప్పుడు దానితో పాటు వ్యాధులు రాకుండా నిరోధించడానికి ప్రాముఖ్యం ఇచ్చాం."

**-జె.పి.నడ్డా, కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి**

### లక్ష్యాలు

- ప్రస్తుతం దేశవాసుల సరాసరి ఆయుః ప్రమాణం 67.5 సంవత్సరాలుగా ఉండగా, 2025 నాటికి దాన్ని 70 ఏళ్లకు పెంచాలని నిర్ణయించారు.
- మహిళల్లో సంతాన సాఫల్యం రేటును 2.1కి తగ్గించనున్నారు. అయిదేళ్లలోపు పిల్లల మరణాలను ప్రతి వేయికి 23కి తగ్గించనున్నారు.
- నవజాత శిశువుల నుంచి 16 ఏళ్లలోపు వారి మరణాలు, గర్భస్థ శిశువుల మరణాలు ప్రతివేయికి 9లోపు ఉండేలా చూస్తారు.
- 2020నాటికి గర్భిణుల మరణాలు సున్నా శాతం ఉండేలా చర్యలు తీసుకుంటారు.
- 2019నాటికి శిశుమరణాలు వేయికి 28కి పరిమితమయ్యేలా ఏర్పాట్లు చేస్తారు.
- వచ్చే ఏడాదికి కుష్టును పూర్తిగా నిర్మూలిస్తారు.
- ఎయిడ్స్ నిర్మూలనకు '90:90:90:' సూత్రాన్ని అమలు చేయనున్నారు.
- అంధత్వ వ్యాధులకు గురవుతున్న వారి సంఖ్యను 2025 నాటికి మూడో వంతుకు తగ్గింపు. గుండెజబ్బులు, క్యాన్సర్, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాస సమస్యల కారణంగా జరుగుతున్న మరణాలను 25 శాతానికి తగ్గించాలని నిర్ణయించారు.

### చికిత్స దశలో మార్పులు

- వ్యాధుల చికిత్సలో 'ఆయుష్ విధానాల'తో సమన్వయం ఉండేలా త్రిముఖ వ్యూహానికి రూపకల్పన. వ్యాధుల నిర్ధారణ దశలోనే ఈ సమన్వయం. దీంతో నాణ్యమైన చికిత్స అందడంతో పాటు, వ్యాధులను నిరోధించే అవకాశం కలుగుతుంది. ఖర్చులు కూడా తగ్గుతాయి.
- ప్రమాదం జరిగిన తక్షణమే వైద్య సహాయం అందేలా చూసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తారు. ఇందుకోసం ప్రతి వేయి మందికీ రెండు పడకలు ఉండేలా సౌకర్యాలు కల్పించనున్నారు.
- ప్రాథమిక స్థాయిలోనే సమగ్ర వైద్య సేవలు అందించడానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 'ఆరోగ్య, సౌభాగ్య కేంద్రాలు'గా పనిచేయనున్నాయి.
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు ఇవ్వనున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజారోగ్య నిర్వహణ కేడర్ (పీహెచ్‌ఎంసీ) ఏర్పాటు.

### రోగులకు అండ

- వైద్య సేవలు పొందడానికి వీలుగా ప్రతి కుటుంబానికీ ఆరోగ్య కార్డు ఇవ్వను న్నారు.
- వైద్యులు అందించిన చికిత్సలు, సేవలపై ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించడానికి వీలుగా ప్రత్యేక ట్రైబ్యునళ్లు ఏర్పాటు చేయనున్నారు.
- జాతీయ ఆరోగ్య భద్రత ప్రమాణాల సంస్థ.. వైద్య సేవలపై విధివిధానాల రూపకల్పన.
- ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థలను నిర్ణీత కాలపరిమితిలో తనిఖీ చేసి గ్రేడ్లు ఇవ్వను న్నారు.

### నిధులు

- ప్రజా వైద్యానికి ప్రస్తుతం స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)లో 2 శాతం నిధులు కేటాయిస్తుండగా, దాన్ని 2.5 శాతానికి పెంచనున్నారు.
- మూడింట రెండొంతులు లేక అంతకన్నా అధిక మొత్తంలో నిధులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇవ్వనున్నారు.
- జాతీయ ఆరోగ్య లక్ష్యాలను అందు కోవడానికి ప్రైవేటు రంగం సేవలను స్వీకరించనున్నారు.

### పనితో పాటు యోగా

- ఆరోగ్యకర జీవనశైలిని అవలంబించేలా చేపట్టే కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పిస్తారు. ఇందులో భాగంగా పాఠశాలలు, పని ప్రదేశాల్లో యోగాకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

### భారత్‌లో తయారీకి ప్రోత్సాహం

- భారత్‌లో తయారీ అన్న నినాదంలో భాగంగా మందులు, వైద్య పరికరాల తయారీని ప్రోత్సహించనున్నారు. ఇందుకు సంబంధించిన నియంత్రణ వ్యవస్థల్లో మార్పులు తీసుకురానున్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



తత్వజ్ఞానం శ్రేష్ఠమైనదే అయినా జీవితంలో దాని సాక్షాత్కారం లేకపోతే నిరుపయోగం. - దత్తోపంత్ ఠేంగ్డేజీ